teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 116 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 21 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ' 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## నెలాఖరులో డీఎస్సీ ఫలితాల విడుదలకు విద్యాశాఖ చర్యలు

వచ్చే నెల ఫస్ట్ వీక్‌లో డీఎస్సీ మెరిట్ లిస్ట్

సెకండ్ వీక్‌లో 1:3 రేషియోలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్



హైదరాబాద్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): డీఎస్సీ ఫలితాలను ఈ నెలాఖరులో విడుదల చేసేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి ఇటీవల నిర్వహించిన డీఎస్సీ పరీక్షలకు 2.45 లక్షల మంది హాజరయ్యారు. ఈ నెల 13న రెస్పాన్స్ షీట్లతో పాటు ప్రిలిమినరీ కీని

మిగతా 2 లో



## రుణమాఫీ ఆలస్యమైతే ఫలితం ఉండదు

బ్యాంకర్లపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు

రైతులకు వీలైనంత త్వరగా తిరిగి రుణాలివ్వాలి

బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**రుణమాఫీ ఆలస్యమైతే ఫలితం ఉండదని, బ్యాంకర్లు తమ సేవలను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. ప్రభుత్వం 18 వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తే రైతులకు ఇప్పటి వరకు చేరింది 7,500 కోట్లు మాత్రమేనని అన్నారు.**

హైదరాబాద్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): రుణాలు మాఫీ అయిన రైతులకు వీలైనంత త్వరగా లోన్లు ఇవ్వాలని అన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని అన్నారు. ఇతర రాష్ట్రాల కంటే ముందంజలో ఉండేలా తమ ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. బ్యాంకర్లు పూర్తిగా సహకరించాలని కోరారు. లెక్కలు కాదని, ఆత్మతో పనిచేయాలని సూచించారు. వ్యవసాయం తో పాటు పారిశ్రామిక రంగానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం

మిగతా 2 లో

## పేపర్ పైనే ప్రయివేట్ పాఠశాలల

# నిబంధనల అమలు

## తొంగి చూస్తే నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు


ఆశ్చర్యానికి గురిచేస్తున్న

కనీస వసతులు లేని పాఠశాలలు

పట్టనట్టు వ్యవహరిస్తున్న విద్యాధికారులు

పలు అనుమానాలకు దారితీస్తున్న అధికారుల వైఖరి

హనుమకొండ




**హన్మకొండ జిల్లాలో అనుమతులు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో అధిక సంఖ్యలో పాఠశాలల అనుమతుల నియమ నిబంధనలకు విరుద్ధంగా విద్యాబోధనను కొనసాగిస్తున్నాయి. జిల్లాలో గల మొత్తం పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, మరియు విద్యా ప్రమాణాలను నిర్లక్ష్యం చేస్తూ, పాఠశాల యాజమాన్యాలు తమ స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా కొనసాగుతున్నాయి.**

తీన్మార్ న్యూస్ ప్రత్యేకం హన్మకొండ జిల్లా, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): కనీస వసతులు కూడా లేని పాఠశాలలు అనేకం ఉన్నాయి. విద్యార్థులకు తగిన (చాలీ చాలని) తరగతి గదులు, మంచినీరు (అపరిశుభ్ర ట్యాంక్), మరుగుదొడ్లు (అపరిశుభ్ర), ఆట స్థలం (లేని), భోజన వసతి (లేని) వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా అందుబాటులో ఉండడం లేదు. ఇలాంటి అరాకొర వసతులతో నడుస్తున్న పాఠశాలలు విద్యార్థులను శారీరకమైన అనారోగ్యాలకు గురిచేసే.. మానసికమైన ఉల్లాసానికి

మిగతా 2 లో



## హైకోర్టు కొత్త భవన నిర్మాణానికి వేగంగా అడుగులు

రాజేంద్రనగర్‌లో 100 ఎకరాల్లో రూ. వెయ్యి కోట్లతో నిర్మాణం

రెండేండ్లలో పూర్తి చేసేందుకు ప్రణాళిక

**రాష్ట్ర హైకోర్టు కొత్త భవన నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ బిల్డింగ్ కోసం ఆర్కిటెక్చర్ ఏజెన్సీలు మొత్తం 9 డిజైన్లను ఆర్ అండ్ బీకి ఇవ్వగా వాటిని హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆధ్వర్యంలోని జడ్జిల కమిటీకి అధికారులు అందజేశారు. వీటిలో నాలుగు డిజైన్లను కమిటీ ఓకే చేసినట్టు తెలిసింది.**

హైదరాబాద్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): త్వరలో ఒక డిజైన్ ను హైకోర్టు చీఫ్ జస్టిస్, జడ్జీలు ఫైనల్ చేయనున్నారు. ఆ వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆమోదం తీసుకొని, టెండర్లు పిలిచి నిర్మాణ పనులను ఆర్‌అండ్ బీ అధికారులు చేపట్టనున్నారు.

**100 ఎకరాల్లో రూ. వెయి కోట్లతో నిర్మాణం**

హైకోర్టు నూతన భవనాన్ని వందేండ్ల పాటు పటిష్ఠంగా ఉండేలా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2 లో

## ఈ నెల 22న రాష్ట్రంలో ధర్నాలు

బీఆర్ఎస్ నాయకులకు కేటీఆర్ పిలుపు

ఆంక్షలు లేకుండా రుణమాఫీలు అమలుకు డిమాండ్



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): ఈ నెల 22వ తేదీన రాష్ట్రంలో ధర్నాలు నిర్వహించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు ఇచ్చారు. రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 22న అన్ని మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో

మిగతా 2 లో



## రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణ శాఖ బులిటెన్ ప్రకారం ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి,

మిగతా 2 లో

# సంస్థాగత ఎన్నికలపై కమలనాథుల ఫోకస్

సభ్యత్వ నమోదుకు తెలంగాణలో 12 మందితో కమిటీ

ఎన్నికల సంగ్రామానికి సిద్ధమవుతున్న కమలం పార్టీ

సికింద్రాబాద్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): కేంద్రంలో మూడోసారి అధికారం దక్కించుకున్నాక సంస్థాగత ఎన్నికలపై కమలనాథులు ఫోకస్ చేశారు. కమలం పార్టీలో సంస్థాగత సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంతో దీన్ని ప్రారంభించబోతున్నారు. ఇప్పటికే బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్‌పై ఢిల్లీలో వర్క్ షాప్ జరిగింది. సభ్యత్వ నమోదుపై ట్రైనింగ్ ఇచ్చారు. సభ్యత్వ నమోదు విధివిధానాలు పార్టీ నాయకత్వం ప్రకటించింది. బుధవారం తెలంగాణ

మిగతా 2 లో






## బీఆర్ఎస్ నేతల విమర్శలకు సీఎం రేవంత్ ఘాటు వాఖ్యలు

విగ్రహాన్ని టచ్ చేయండి అంతు చూస్తామని స్ట్రాంగ్ కౌంటర్

హైదరాబాద్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేతల విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని సోమాజీగూడలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి సీఎం రేవంత్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారని చేతనైనే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి అంతు చూస్తాం అని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అధికారం పోయినా కొందరికి అహంకారం తగ్గడం లేదని మండిపడ్డారు. సచివాలయం


మిగతా 2 లో

## రాష్ట్రంలో తాజాగా పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు




హైదరాబాద్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో తాజాగా మరో ఆరుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కాగా బదిలీ ఐన వారిలో యంగ్ కలెక్టర్

మిగతా 2 లో



## స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకి విద్యాపరమైన క్రీడా విభాగాలు

దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచనలు

హైదరాబాద్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని అన్ని యూనివర్సిటీల్లోని క్రీడా విభాగాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలలు, అకాడమీలు, క్రీడా శిక్షణ సంస్థలు అన్నింటిని స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకు రావాలని

మిగతా 2 లో

## ఆర్ఆర్ఆర్ భూ సేకరణకు సహకరించాలి

రైతులకు మంచి ధరలు ఇప్పించేందుకు యత్నిస్తున్నాం

రహదారి విస్తరణకు త్వరలో డీపీఆర్

అధికారులతో సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి భూ సేకరణ ప్రక్రియను సెప్టెంబరు 15 కల్లా పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. రైతుల

మిగతా 2 లో



## కరోనా తర్వాత వణికిస్తోన్న మంకీ పాక్స్ వైరస్

మంకీ పాక్స్‌పై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం

మంకీ పాక్స్‌పై అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): కరోనా తర్వాత అంతటి రేంజ్‌లో మంకీ పాక్స్ వైరస్ వణికిస్తోంది. ఆఫ్రికా దేశాల్లో హఠాత్తుగా కేసులు పెరిగిపోవడంతోపాటు ప్రపంచ దేశాలకు విస్తరిస్తుండడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే మన దేశంలోనూ ఢిల్లీ, కేరళలో కేసులు నమోదు

మిగతా 2 లో

## కోల్‌కతా హత్యాచార ఘటనపై సుప్రీం కోర్టులో విచారణ

మహిళలు భద్రతపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం

ఆత్మహత్యగా ఎందుకు ప్రకటించారని ఫైర్

దర్యాప్తు స్టేటస్ రిపోర్ట్ కు సీబీఐకి ఆదేశాలు




.. వివరాలు 2లో

# పేపర్ పైనే "ప్రయివేట్ పాఠశాలల" నిబంధనల అమలు

మొదటి పేజీ తరువాయి

దూరం చేసే ప్రమాదంలో పడేస్తున్నాయి. ఇందులో కొన్ని పాఠశాల భవనాలు సరిగా లేకపోవడం వంటి సమస్యలు విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలలు పేపర్ పైన అన్ని వసతులు ఉన్నట్లు చూపిస్తూ.. వాస్తవంలోకి వస్తే మాత్రం అవి అందుబాటులో లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. విద్యా అధికారులు ఈ సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. పాఠశాలలపై సరైన తనిఖీలు చేయకపోవడం, చర్యలు తీసుకోకపోవడం వల్ల పాఠశాల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఈ పరిస్థితులను మార్చడానికి విద్యా అధికారులు సత్వరమే తగిన చర్యలు తీసుకోని భవిష్యత్ ప్రమాదాల నుండి బాధ్యతగా రక్షించాలి. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రాథమిక వసతులు, నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందించడంలో నిర్లక్ష్యం చేయకూడదు. కాబట్టి జిల్లాలో అనుమతి పొందిన ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో విధిగా, బాధ్యతగా నియమ నిబంధనల మేరకు పాఠశాలలు ఉన్నాయా.. కనీస సౌకర్యాల స్థితి గతులేంటి.. నాణ్యమైన విద్యా.. ఆరోగ్యకరమైన వాతావరణం ఉన్నదా.. వంటి అంశాలను తనిఖీ చేయాల్సిన అవసరం తప్పనిసరి. దీని ద్వారా పిల్లలకు మెరుగైనవిద్యను, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించవచ్చు. కావున ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి అంతే కాక నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న పాఠశాలలపై తగు చర్యలకు పూనుకోవాలి.




### ఆశ్చర్యానికి గురిచేస్తున్న విద్యా అధికారుల తీరు

వాస్తవానికి ఏదేని ప్రైవేట్ పాఠశాలకు అనుమతులు జారీ చేయాలంటే పాఠశాలల అనుమతుల నియమ నిబంధల మేరకు ధ్రువ పత్రాలు స్వీకరించి, పరిశీలించి అనంతరం ధ్రువీకరించి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. కాగా కొన్ని పాఠశాలలను చూస్తే నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఎలా పొందగలిగాయి.. సుట్టం సూపుగా సంతకం పెట్టారా లేక లంచాల మహిమేనా.. అనే ప్రశ్నలు తలెత్తుతుంటాయి. ఇలాంటి పరిస్థితులు అధికారుల తీరు బాధ్యతల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తుంటాయి. సమాజాభివృద్ధిలో విద్యే కీలకం. కావున ఇకనైనా మేల్కొని కొరడా ఝులిపించాలి.

## హైకోర్టు "కొత్త భవన" నిర్మాణానికి వేగంగా అడుగులు

మొదటి పేజీ తరువాయి

భావిస్తున్నది. గత ఏడాది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజేంద్రనగర్ లో 100 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. కొత్త హైకోర్టును సుమారు రూ. 1,000 కోట్లతో నిర్మించాలని నిర్ణయిచింది. రెండేండ్లలో నిర్మాణం పూర్తి చేయాలని టెండర్ దక్కించుకునే కంపెనీకి ప్రభుత్వం గడువు విధించనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. 2026 చివర లేదా 2027 జనవరి కల్లా కొత్త హైకోర్టును ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి 27న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ శంకుస్థాపన చేశారు. అప్పుడు లోక్ సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున సీఎం, మంత్రులు అటెండ్ కాలేదు. హైకోర్టు మెయిన్ బిల్డింగ్ తో పాటు జడ్జిలకు నివాస సముదాయాలతోపాటు మొత్తం 40 బిల్డింగులు నిర్మించాలని ఆర్ అండ్ బీ అధికారులకు జడ్జీల కమిటీ సూచించింది. ప్రస్తుతం జడ్జీల ఇండ్లు రాయదుర్గంలో ఉన్నాయి. కొత్త హైకోర్టు ప్రాంగణంలోనే ఇండ్లు నిర్మిస్తే సమయం ఆదా అవుతుందని భావిస్తున్నారు. జడ్జీల నివాస సముదాయాలు, రాష్ట్ర బార్‌కౌన్సిల్, హైకోర్టు బార్ అసోసియేషన్, ఆడిటోరియం, లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఫైలింగ్‌సెక్షన్లు, రికార్డుల గదులు, పార్కింగ్ తదితర అనేక అవసరాలకు తగిన విధంగా కొత్త హైకోర్టులో నిర్మాణాలు చేపట్టనున్నారు. వీటితో 500కు పైగా కార్ల పార్కింగ్, వెయ్యికి పైగా బైక్ ల పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేయనున్నారు. అడ్వకేట్లకు రూమ్ లు కూడా ఇందులో నిర్మించనున్నారు.

### ఎన్నో ఏండ్ల ప్రతిపాదన

హైకోర్టుకు కొత్త భవనాన్ని నిర్మించాలన్న ప్రతిపాదన ఎన్నో ఏండ్లుగా కాగితాలకే పరిమితమవుతూ వచ్చిందని సీనియర్ అడ్వకేట్లు అంటున్నారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఈ అంశంపై చర్చలు జరిగాయని చెప్తున్నారు. రాష్ట్ర ఏర్పాటు నుంచి కొత్త హైకోర్టు నిర్మాణం అంశం మళ్లీ తెర మీదికి వచ్చింది. పలు సార్లు అప్పటి సీఎం కేసీఆర్ దగ్గర దీనిపై చర్చ జరిగినా అడుగు ముందుకు పడలేదు. గత ఏడాది డిసెంబర్ లో కొత్త ప్రభుత్వం వచ్చాక కార్యరూపం దాల్చింది. వెంటనే ల్యాండ్ కేటాయించటం, శంకుస్థాపన, డిజైన్లు అన్ని శర వేగంగా జరగుతున్నాయి. కొత్త హైకోర్టు నుంచి మెట్రో మార్గాన్ని ఎయిర్ పోర్ట్ వరకు తీసుకెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నది. ఎల్బీ నగర్ – చాంద్రాయణ్ గుట్ట మీదుగా కొత్త హైకోర్టు నుంచి ఎయిర్ పోర్ట్ కు మెట్రో నిర్మిస్తే ట్రాఫిక్ తగ్గడంతో పాటు పబ్లిక్ కు, హైకోర్టుకు వెళ్లే వారికి అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నది.

## రుణమాఫీ ఆలస్యమైతే ఫలితం ఉండదు

మొదటి పేజీ తరువాయి

ఇస్తుందని చెప్పారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుంది. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నామని అన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరం ఫస్ట్ క్వార్టర్ లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నట్టు చెప్పారు. తొలి క్వార్టర్ లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులో ఇప్పటివరకు 40.62% వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయమని చెప్పారు. రాష్ట్రం నగదు నిల్వలనిష్పత్తి మొదటి క్వార్టర్లో 127. 29 శాతానికి మెరుగుపడడం ఆసక్తికరమైన అంశమని అన్నారు.

## ఈ నెల 22న రాష్ట్రంలో ధర్నాలు

మొదటి పేజీ తరువాయి

ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. రాష్ట్రంలో చాలా మంది రైతులకు రుణమాఫీ అందలేదనీ దాంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వం రూ.2లక్షల వరకు రుణమాఫీ జరిగిందని ప్రభుత్వం చెబుతోందనీ ఇంకా మంత్రులు మాత్రం ఇంకా పూర్తికాలేదనే చెబుతున్నారని అన్నారు. ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారని కేటీఆర్ చెప్పారు. రైతులను కన్ఫ్యూజ్ చేసి ఆందోళనకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రైతు రుణమాఫీ జరగని రైతులకు అండగా ఉండాల్సింది పోయి మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురిచేస్తున్నారని కేటీఆర్ విమర్శలు చేశారు. కనీసం 40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ లబ్ధి చేకూరలేదని అన్నారు. క్షేత్రస్థాయి నుంచి తమకు సమాచారం అందిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు వచ్చాయనీ అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మిగిలిన రైతులకు కూడా రుణమాఫీ అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మొదట డిసెంబర్ 9 లోగా రుణమాఫీ చేస్తామని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఆగస్టు 15 అంటూ మరోసారి మోసం చేశారని మడిపడ్డారు. అడ్డగోలుగా ఆంక్షలు పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వ వ్యవహారాన్ని ప్రజా క్షేత్రంలో ఎండగడతామని కేటీఆర్ చెప్పారు. రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకూ తాము పోరాడతామని కేటీఆర్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో తాజాగా పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు

మొదటి పేజీ తరువాయి

ఆమ్రపాలి కాటాకు కీలక పదవి దక్కింది. ఆమెకు కొన్ని బాధ్యతలను తప్పించిన ప్రభుత్వం చివరికి కీలక పదవిలోనే కూర్చోబెట్టింది. ఆమ్రపాలి కాట నుంచి రెండు డిపార్ట్మెంట్లను తీసివేసిన రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండిఏ జాయింట్ డైరెక్టర్, మూసి రివర్ డెవలప్మెంట్ బాధ్యతలను తొలగించిన సర్కార్, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి బాధ్యతలు, మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఎండీగా దాన కిషోర్, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాత్సవ, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌గా ఛాహత్ బాజ్‌పేయ్, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మయాంక్ మిట్టల్, హెచ్జీసీఎల్ ఎండీగా సర్ఫరాజ్‌కు అదనపు బాధ్యతలతో బదిలీలు చేసినట్లుగా సమాచారం.


## రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ 21వ తేదీ ఉదయం 8.30 లోపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక హైదరాబాద్ నగరంలో వర్షం సృష్టించిన బీభత్సం అంతాఇంతా కాదు. టోలీచౌకిలోని రుమాన్ హోటల్ వరద నీళ్లలో మునిగిపోయింది. పార్సిగుట్ట పరిస్థితి మరీ దారుణంగా ఉంది. పార్సిగుట్ట, బౌద్ధనగర్, గంగపుత్ర, వినోభానగర్ కాలనీలు మోకాళ్ల లోతు నీటిలో ఉన్నాయి. 24 గంటలుగా ఇదే పరిస్థితి అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో పడిన వర్షానికి పార్సిగుట్టలోని అన్ని కాలనీల్లో ఇళ్లల్లోకి నీళ్లు రావటం వీధుల్లోనూ మోకాళ్ల లోతు నీళ్లు ఉండటంతో కాలనీవాసులు పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

## స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకి విద్యాపరమైన క్రీడా విభాగాలు

మొదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏ విధంగా ఉండాలనే అంశంపై అధికారులకు ఆయన సూచనలు చేశారు. సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం ఉండాలన్నారు. అన్ని రకాల క్రీడలను, క్రీడా శిక్షణ సంస్థలను ఒకే గొడుగు కిందకు తీసుకు రావడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో మన దేశ క్రీడాకారులు ఒలింపిక్స్ లో రాణించే షూటింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, అర్చరీ, జావెలిన్ త్రో, హాకీకి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పతకాలు సాధించే అవకాశాలు ఉన్న క్రీడల్లో శిక్షణ ఇప్పించాలన్నారు. యూనివర్సిటీలో ఆయా క్రీడల్లో శిక్షణకు అవసరమైన వసతులు, ఆహారంతో పాటు అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు ఉండాలన్నారు. మన దేశంతో పాటు తెలంగాణలోని భౌగోళిక పరిస్థితులు, శరీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలను గుర్తించి ఉత్సాహవంతును ప్రోత్సహించాలన్నారు. గతంలో ఆఫ్రో ఏషియన్ గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్కు హైదరాబాద్ ఆతిథ్యమిచ్చిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఒలింపిక్స్కు హైదరాబాద్ను వేదికగా మార్చాలన్నారు. ప్రతి క్రీడలో మన వాళ్లు పతకాలు సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకోసం నిపుణులతో శిక్షణ ఇప్పించాలన్నారు.

## సంస్థాగత ఎన్నికలపై కమలనాథుల ఫోకస్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో వర్క్ షాప్ జరగబోతుంది. సభ్యత్వ నమోదుకు సంబంధించి తెలంగాణలో 12 మందితో ఓ కమిటీనీ కూడా నియమించారు. ఇందులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులతో పాటు పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. తెలంగాణలో మెంబర్ షిప్ డ్రైవ్‌ను పెద్ద ఎత్తున నిర్వహించి సంస్థాగత కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. నేడు సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో జరిగే వర్క్ షాప్‌లో ప్రతి జిల్లాకు మెంబర్ షిప్‌కి సంబంధించి ఒక ప్రముఖ్, ఇద్దరు సహ ప్రముఖులను పార్టీ నియమించనుంది. మెంబర్ షిప్ డ్రైవ్‌లో ఫస్ట్ పేజ్‌ను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించే అవకాశం ఉంది. సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 25 వరకు మొదటి విడత, అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు రెండో విడత సభ్యత్వ నమోదు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక క్రియాశీల సభ్యత్వం నమోదును అక్టోబర్ 16 నుంచి అక్టోబర్ 31 వరకు ఉండే ఛాన్స్ ఉంది. నవంబర్ 1 నుంచి నవంబర్ 10 వరకు ప్రాథమిక, క్రియాశీల సభ్యత్వం రిజిస్టర్ తయారీ చేస్తారు. ఈ సారి తెలంగాణలో దాదాపు 50 లక్షల సభ్యత్వం టార్గెట్‌గా బీజేపీ ముందుకు వెళ్తోంది. మెంబర్ షిప్ డ్రైవ్ తర్వాత సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. కింది స్థాయి నుంచి పార్టీ అంతర్గత ఎన్నికలు జరగనున్నాయి. బూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక మొదట జరుగుతుంది. తర్వాత మండల కమిటీ, జిల్లా కమిటీ అధ్యక్షుల ఎన్నిక వరస క్రమంలో నిర్వహిస్తారు. ఆపై రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక డిసెంబర్‌లో జరిగే అవకాశం కనిపిస్తోంది. దేశంలో సగానికిపైగా రాష్ట్రాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక పూర్తయితే జాతీయ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు నేరుగానే అధ్యక్షుల ఎంపిక చేస్తున్న కమల అధినాయకత్వం మిగిలిన రాష్ట్రాలకు తొందరపడకుండా ఎన్నిక ప్రక్రియ ద్వారానే అధ్యక్షుల ఎంపిక పూర్తే చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి కిషన్ రెడ్డి రెండోసారి కేంద్రమంత్రి కావడంతో ఆయన ప్లేస్‌లో కొత్త అధ్యక్షుడు వస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. పలువురి పేర్లు కూడా రేసులో ముందున్నాయని. మరికొంత మంది పేర్లు కన్ఫర్మ్ అయ్యాయని చక్కర్లు కొట్టాయి. అవే పేర్లతో సంస్థాగత ఎన్నికల్లోనే కొత్త అధ్యక్షుని ఎన్నిక ఉంటుందని పార్టీనేతలు అంటున్నారు. ప్రస్తుతం మెంబర్ షిప్ డ్రైవ్‌తో బిజీ షెడ్యూల్‌లోకి బీజేపీ వెళ్లబోతుంది.

## బీఆర్ఎస్ నేతల విమర్శలకు సీఎం రేవంత్ ఘాటు వాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

ఎదుట కేసీఆర్ విగ్రహాన్ని పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడూ విగ్రహం పెట్టాలనే ఆలోచన రాని వాళ్లకు ఇవాళ ప్రశ్నించే నైతిక లేదని అన్నారు. వచ్చే డిసెంబర్ 9వ తేదీలోపు సచివాయంలో తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడతామని కీలక ప్రకటన చేశారు. ఈ విగ్రహాన్ని సచివాలయం లోపలే పెడతామని స్పష్టం చేశారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేశాక ఏ రోజు తొలగిస్తారో చెబితే తాము కూడా వస్తామని అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. మంగళవారం ప్రారంభం చేయాలని ముందుగా నిర్ణయం తీసుకున్నాం కానీ, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా వాయిదా వేసుకున్నామని తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అని అన్నారు. ఆయన విగ్రహం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని వెల్లడించారు. అధికారం కోల్పోయేసరికి బీఆర్ఎస్ నేతలు విచక్షణ మరిచి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## ఆర్ఆర్ఆర్ భూ సేకరణకు సహకరించాలి

మొదటి పేజీ తరువాయి

భూములకు మంచి ధరలు ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నామని, భూ సేకరణకు సహకరించాలని కోరారు. ఆయన సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖతో పాటు రాష్ట్రంలోని జాతీయ రహదారుల ప్రాజెక్టులపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి కావాల్సిన 1941.65 హెక్టార్ల భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తయిందని కోమటిరెడ్డి తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ఇప్పటివరకు ఇబ్బందిగా మారిన అటవీ భూములకు ప్రత్యామ్నాయ భూముల కింద మహబూబాబాద్ జిల్లాలో 73.04 హెక్టార్ల అటవీయేతర భూములను కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపిందని పేర్కొన్నారు. హైదరాబాద్–విజయవాడ (ఎన్.హెచ్-65) రహదారిని ఆరు వరసలుగా విస్తరించే ప్రక్రియ వేగంగా సాగుతోందన్నారు. డీపీఆర్ తయారీకి కన్సల్టెంట్లను నియమించేందుకు కేంద్రం ఇప్పటికే టెండర్లు పిలిచిందని తెలిపారు. అలాగే ఈ రహదారిపై గుర్తించిన 17 బ్లాక్‌స్పాట్ల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) అధికారులకు సూచించారు. ఈ పనులకు రూ.422.12 కోట్లను వెచ్చించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇక మన్నెగూడ జాతీయ రహదారి నిర్మాణ టెండర్ ప్రక్రియ పూర్తయిందని, కాంట్రాక్టర్ పనులు ప్రారంభించేందుకు ఈ వారంలోనే తేదీని ఖరారు చేస్తామని చెప్పారు. నాగ్‌పూర్–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి సంబంధించి కూడా టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. అయితే పనుల ప్రారంభానికి తేదీ వచ్చేలోగా పెండింగ్‌లో ఉన్న భూ సేకరణను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కోల్‌కతా హత్యాచార ఘటనపై సుప్రీం కోర్టులో విచారణ

న్యూ ఢిల్లీ, ఆగష్టు 20 (తీన్మార్ న్యూస్): కోల్‌కతా హత్యాచార ఘటనపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. మహిళలు, యువ వైద్యుల భద్రతపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన భయానకం. 12 గంటలు ఆలస్యంగా ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేశారు.. ప్రిన్సిపల్ ఏం చేస్తున్నారు.. ఆత్మహత్యగా ఎందుకు ప్రకటించారు.. అని ఫైర్ అయింది. దీనిపై గురువారంలోగా దర్యాప్తు స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని సీబీఐకి ఆదేశం ఇచ్చింది. వైద్యుల రక్షణపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. వైద్యుల భద్రత కోసం జాతీయ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. 10 మంది ప్రముఖ వైద్యులతో కూడిన జాతీయ స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో హైదరాబాద్‌కు చెందిన ఏషియన్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ నేషనల్ గ్యాస్ట్రాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి చోటు దక్కింది. కాగా ఈ కమిటీకి చైర్మన్‌గా వైస్ అడ్మిరల్ డా. ఆర్కే సరైన్ ఉండనున్నారు.

### యువ డాక్టర్లు 36 గంటలు

మహిళలు ఉద్యోగాలకు వెళ్లే పరిస్థితి లేకపోతే పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్లే అని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈరోజుల్లో చాలామంది యువ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తున్నారని తెలిపింది. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసరం అని ధర్మాసనం వెల్లడించింది.

## కరోనా తర్వాత వణికిస్తోంన్న మంకీ పాక్స్ వైరస్

మొదటి పేజీ తరువాయి

కావడంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. సెక్రటేరియట్‌లోని తన కార్యాలయంలో మంకీ పాక్స్‌పై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. సమావేశానికి పలువురు వైద్యశాఖ ఉన్నతాధికారులు హాజరుకాగా మంకీ పాక్స్‌పై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. మంకీ పాక్స్ వైరస్‌పై ముందస్తు, నివారణ చర్యలకు సంబంధించి అధికారులను ఆరా తీయగా దేశంలోని పరిస్థితులను మంత్రికి వివరించారు అధికారులు. ఢిల్లీ, కేరళలో కేవలం 30 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. తెలంగాణలో ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని వెల్లడించారు. అయితే మంకీ పాక్స్ నివారణ చర్యల్లో భాగంగా అవసరమైన మెడికల్ కిట్స్, మందులు, ఆస్పత్రుల్లో ప్రత్యేక వార్డులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు మంత్రి దామోదర రాజనర్సింహ. మంకీ పాక్స్ వల్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి, ఫీవర్ ఆస్పత్రిలో ప్రత్యేక వార్డులు అందుబాటులో ఉంచేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు మంత్రి దామోదర రాజనర్సింహ. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల ప్రభుత్వ ఆస్పత్రుల్లో మంకీ పాక్స్ వైరస్‌కు నివారణ మందులు, అవసరమైన కిట్స్ అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించామన్నారు. మొత్తంగా మంకీ పాక్స్ చాపకింద నీరులా వేగంగా వ్యాపిస్తుండటంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమై ముందస్తు చర్యలకు సన్నద్ధమైంది.

## నెలాఖరులో డీఎస్సీ ఫలితాల విడుదలకు విద్యాశాఖ చర్యలు

మొదటి పేజీ తరువాయి



స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు రిలీజ్ చేశారు. మంగళవారం సాయంత్రం 5 గంటలతో అభ్యంతరాల స్వీకరణ ముగియనుంది. అభ్యంతరాలపై సబ్జెక్టు ఎక్స్ పర్ట్ కమిటీ సమీక్షించి, ఈ నెలాఖరులోనే ఫైనల్ కీ, ఆ వెంటనే రిజల్ట్స్ విడుదల చేసే చాన్స్ ఉంది. వచ్చేనెల మొదటివారంలో జిల్లాల వారీగా పోస్టులు, వివిధ మీడియంలలో మెరిట్ లిస్టులు రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తున్నది.

### 1:3 రేషియోలో ఎంపిక

డీఎస్సీలో మెరిట్ అభ్యర్థులకు 1:3 రేషియాలో వచ్చే నెల రెండోవారంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, పండిట్, పీఈటీ కేటగిరీలో ఒక్కోపోస్టుకు ముగ్గురుచొప్పున సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కు పిలుస్తారు.

### ఎస్జీటీ పరీక్షల్లో రెండ్రోజులూ ఒకే ప్రశ్నలు

గత నెల19న ఫస్ట్ షిఫ్ట్‌లో జరిగిన ఎస్జీటీ తెలుగు మీడియం పరీక్షలో, అదే నెల23న సెకండ్ షిఫ్ట్‌లో జరిగిన ఎస్జీటీ తెలుగు మీడియం పరీక్షలో సోషల్ సబ్జెక్టులోని ప్రశ్నలన్నీ ఒకేరకంగా ఉన్నాయి. అయితే, ఆన్‌లైన్ పరీక్షలు కావడంతో ఇబ్బందులు ఏమీ ఉండవని విద్యా శాఖ అధికారులు చెబుతున్నారు.
పక్కపక్కన జిల్లాలకూ వేర్వేరు రోజుల్లో జరగడంతో కలిసి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు క్వశ్చన్లు తెలిసే చాన్స్ ఉంది. అయితే, జిల్లాలు వేర్వేరు కావడంతో పాటు పేపర్ బయటకు రాదు కాబట్టి సమస్య ఏమీ ఉండదని స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు చెప్తున్నారు.

## హై కోర్ట్ తీర్పును "కవిత" సుప్రీంకోర్టులో సవాల్

### బెయిల్ పిటిషన్‌పై సర్వత్రా ఉత్కంఠ

### బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదాతో షాక్



న్యూ ఢిల్లీ, ఆగష్టు 20 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ సీబీఐ, ఈడి కేసులో బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై మంగళవారం సుప్రీంలో విచారణ జరిగింది. కవిత కేసులో సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. హై కోర్ట్ తీర్పును కవిత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆమె బెయిల్ పిటిషన్‌పై మంగళవారం ఉదయం నుంచే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మంగళవారమైన కవితకు బెయిల్ లభిస్తుందని ఆమె కుటుంబంతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు భావించాయి. కానీ కవితకు మరోసారి షాక్ తగిలింది. అయితే సుప్రీం బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. వచ్చే మంగళవారం అంటే ఆగస్టు 27 కి వాయిదా వేసింది. శుక్రవారం నాటి కల్లా కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి ఆదేశాలు జారీ చేసింది. గురువారం వరకు కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి సుప్రింకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం లోపు కవిత తరఫున న్యాయవాది రిజాయిండర్ దాఖలు చేయాలని ఆదేశించడం జరిగింది. ఇప్పటికే సీబీఐ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. కవిత కేసును జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిగింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో గత ఐదు నెలలుగా కవిత తీహార్ జైలులోనే ఉన్నారు. లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును కవిత ఆశ్రయించడం జరిగింది. లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో జూలై 1న కవిత బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. లిక్కర్ కేసులో కవితకు ట్రయల్ కోర్టు,హైకోర్టులో ఊరట లభించకపోవడంతో సుప్రీంకోర్టును కవిత ఆశ్రయించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# వర్గీకరణ అమలు ఎలా?

ఎస్సి, ఎస్టి వర్గీకరణ అంశంపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యుత్సాహాన్ని కనబరిచారా? ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఈ చర్చ చోటు చేసుకుంది. నిజానికి ఎస్సి వర్గీకరణ అంశం దశాబ్దాలుగా పెండింగ్‌లోఉన్న విషయం అందరికీ తెలిసిందే. గతంలో ఈ అంశానికి అన్ని రాజకీయ పార్టీలు ఆయా సందర్భాల్లో మద్దతు తెలిపిన సంగతి కూడా గమనార్హం. ఈ నెల ఒకటో తేదీన ఈ అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అదే రోజు తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి దీనిపై ఒక ప్రకటన చేశారు. ఈ ప్రకటన చేస్తున్న సమయంలో మాదిగ ఉప కులాలకు చెందిన సీనియర్ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు ఆ వర్గానికి చెందిన కొందరు శాసనసభ్యులు ఆయన చెంతన నిలబడి ఉండడం పలువురికి ఆశ్చర్యం కలిగించకమానదు. అణగారిన సామాజిక వర్గాలకు సంబంధించిన వర్గీకరణ అంశంలో ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నట్లుగా వ్యవహరించడం ప్రభుత్వ అధిపతిగా వాంఛనీయం కాదు అంటూ దళిత మేధావుల అభిప్రాయపడుతున్నారు. ఇదే సందర్భం లో ఆయన మాట్లాడుతూ ఈ అంశంపై సుప్రీంకోర్టులో తీర్పు వర్గీకరణకు అనుకూలంగా వచ్చే విధంగా తమ ప్రభుత్వం ఒక ప్రత్యేక బృందాన్ని ఢిల్లీకి పంపించామని పేర్కొన్నారు. అంతేకాక వర్గీకరణ అమలు చేసే మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణనే అవుతుందని, ఇప్పటికే తామిచ్చిన నోటిఫికేషన్లను నిలుపుదల చేసి కోర్టు తీర్పు అమలుకు ఆర్డినెన్స్ తీసుకు వస్తామని ప్రకటించారు. ఈ మొత్తం వ్యవహారంలో ఆయన వ్యవహరించిన తీరుపై సర్వత్ర చర్చ జరుగుతున్నది. సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేయకముందే, తీర్పులో ఉన్న అంశాలను సమగ్రంగా పరిశీలించక మునుపే శాసనసభలో ముఖ్యమంత్రి స్థాయి లో ఆయన చేసిన ప్రకటన ముఖ్యమంత్రి స్థాయికి తగని విధంగా ఉన్నదంటూ నిపుణులు పేర్కొంటున్నారు. సుప్రీం తీర్పును అమలు చేసేందుకు విధివిధానాలను రూపొందించవలసి ఉంటుంది. తీర్పు దిశా నిర్దేశాలను న్యాయ కోవిదులు, ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు, మరీ ముఖ్యంగా మంత్రివర్గంతో చర్చించి వారి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం దీనిపై విధానపరమైన నిర్ణయాలను తీసుకొని ఉంటే సముచితంగా ఉండేది. వార్తా సంస్థలలో వస్తున్న వార్తల ఆధారంగా చేసుకుని ఆయన ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించారా? లేక తీర్పును ముందుగానే ఊహించారా? అంటూ వర్గీకరణ వ్యతిరేకవాదులు ప్రశ్నిస్తున్నారు. ఆయన ప్రకటన చేసే సమయానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ కమిటీ సుప్రీం తీర్పుపై స్పందించనేలేదు. అయినప్పటికీ ఆయన శాసనసభలో తనదైన శైలిలో స్పందించారు. సుప్రీం తీర్పు ప్రకారం వర్గీకరణ చేసుకునేందుకు రాష్ట్రాలకు అధికారాలను కల్పించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఏమిటి? సమాఖ్య స్ఫూర్తితో కేంద్రం కూడా దీనిపై దిశా నిర్దేశాన్ని చేయవలసి ఉంటుంది కదా? అనేది రాజకీయ నిపుణుల అభిప్రాయం. ఈ విషయంలో ఆర్డినెన్స్ తీసుకొస్తానన్న ఆయన ప్రకటన పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. వర్గీకరణ అంశంలో ఆది నుండి పోరాడుతున్న మందకృష్ణ మాదిగ సైతం ఈ డిమాండ్ చేయలేదని అయినప్పటికీ రేవంత్ ఎందుకు అంత అత్యుత్యాహాన్ని ప్రదర్శించారని వారు ప్రశ్నిస్తున్నారు? మాదిగలు బిజెపికి దగ్గరవుతున్నారన్న రాజకీయ కోణంతో రేవంత్ ఆదరాబాదరా నిర్ణయాలు ప్రకటించారని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఒక సామాజిక అంశంలో నిర్ణయాలను తీసుకునేటప్పుడు ఎంతో జాగ్రత్త వహించవలసి ఉంటుందని, వర్గీకరణ అంశం ఎన్నో ఏళ్లుగా న్యాయస్థానాల్లో నలుగుతూ వచ్చిన అంశం కనుక అన్ని వర్గాలకు సమన్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఉంటుందని, న్యాయస్థానాల తీర్పును గౌరవిస్తూనే తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించుకోవలసిన అవసరం ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు.

జనాభా ప్రాతిపదికన ఆయా కులాలకు సమాన వాటాలు పంచాలనేది ఆది నుండి వర్గీకరణ వాదుల డిమాండు. ఉప కులాల జనాభా ప్రాతిపదికన వర్గీకరణ ఏ విధంగా చేయాలనే దానిపై సమగ్రమైన విధివిధానాలు రూపొందించుకోవాల్సి ఉంటుంది. గతంలో జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎ, బి, సి, డి వర్గీకరణ అమల్లోకి వచ్చింది. 06 జూన్ 1997న జిఒ ఎంఎస్ నెంబర్ 68 ద్వారా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్గీకరణను అమలులోనికి తీసుకువచ్చింది. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం వర్గీకరణ అమలుకు 27 ఏళ్ల క్రితం రామచంద్ర రాజు కమిషన్ రిపోర్ట్‌ని ప్రాతిపదికగా తీసుకుంటారా? లేక మరో కమిషన్ నియమించి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తాజా పరిస్థితులను అధ్యయనం చేస్తారా అనేది ప్రశ్న. అయితే 27 ఏళ్ల క్రితం ఎస్సి జనాభాకు ప్రస్తుత జనాభాకు మాత్రమే కాక సామాజిక పరిస్థితులలోనూ వ్యత్యాసాలు ఉండడం సహజం. అంతేకాక ఉప కులాల జనగణన కూడా మరో ప్రతిబంధకం కావచ్చు. ఎందుకంటే 59 ఉపకులాల జనగణన కేంద్ర ప్రభుత్వ చేయవలసి ఉంటుంది. వీటి ఆధారంగా మాత్రమే కోర్టు తీర్పును అనుసరించి ఆయా కులాలకు రిజర్వేషన్లను వర్తింప చేయవలసి ఉంటుంది. జస్టిస్ రామచంద్ర రాజు నివేదిక లోపభూయిష్టంగా ఉన్నదని, దీనిని అప్పటి ప్రభుత్వం తన ప్రాధాన్యతలకు అనుకూలంగా రూపొందింపజేసి వర్గీకరణ అమల్లోకి తెచ్చిందని వర్గీకరణ వ్యతిరేకవాదుల వాదన. అంతేకాక ఈ నివేదిక ప్రకారం చేసే వర్గీకరణ వల్ల ఎస్సి కులంలోని 59 కులాలకు సమాన ప్రయోజనాలు దక్కవు అంటూ వారు వాదిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ వర్గీకరణ తక్షణమే అమల్లోకి తెచ్చేందుకు ఏ విధంగా ఆర్డినెన్స్ తీసుకొస్తారంటూ వారు ప్రశ్నిస్తున్నారు. చట్టసభల సాక్షిగా తెరాస శాసన మండలి సభ్యులు గోరేటి వెంకన్న మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో పలు కీలక అంశాలను లేవనెత్తారు. వాస్తవానికి మాల సామాజిక వర్గానికి చెందిన మేధావి, ప్రజా గాయకుడు గోరేటి, వర్గీకరణ అంశాన్ని ఆది నుండి సమర్థించారు. అంతేకాక ఆయనతో పాటు అదే వర్గానికి చెందిన ప్రజాయుద్ధ నౌక స్వర్గీయ గద్దర్, పూర్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు, కత్తి పద్మారావు వంటి ప్రముఖులు కూడా ఈ అంశంలో సానుకూలత వ్యక్తం చేశారు. అయితే ఇటీవల పరిణామాలపై గోరేటి వెంకన్న తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# యువతలో మార్పు రావాలి

### సమాజసేవ, సేవా కార్యక్రమం యువత పాల్గొనాలి

### సిపిఐ నేత ధనుంజయ నాయుడు ఆశాభావం



నేరేడుచర్ల, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): నేటి సమాజంలో, సామాజిక బాధ్యత గుర్తెరిగిన యువకులు కొరవడినారని, అది సమాజానికి మంచిది కాదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్ లో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ

నేటి సమాజంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాలు మరియు మద్యానికి బానిసలుగా మారుతూ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి నేర ప్రవృత్తి వైపు ఆలోచనలు చేస్తూ అనేక నేరాలకు పాల్పడుతున్నారని, ఒకపక్క కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని మరోపక్క వారు వ్యవస్థను కూడా కలుషితం చేస్తున్నారని చట్టాలు, వ్యవస్థలు యువతలో మంచి మార్పులు తీసుకురాలేకపోతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు

నేటి యువత ఆలోచన లకు అనుగుణంగా చట్టాలలో మార్పు చేయకపోవడం కూడా ఒక ప్రధాన కారణమని మార్పులు స్వీకరించి అమలు చేయకపోతే విద్యా వ్యవస్థ వతరణానికి దారితీస్తుందని ప్రతి కాలేజీలో నెలకి ఒకసారి చెడు అలవాట్ల మీద- భవిష్యత్తు పట్ల ఉండాల్సిన బాధ్యతల పట్ల అవగాహన సదస్సులు నిర్వహిస్తే కొంత మేరకు ఫలితాలు రావొచ్చని ఆయన అన్నారు. ముఖ్యంగా చిన్న వయసులోనే క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమైన 34 కారణాల్లో ధూమపానం, మద్యపానం, వాయు కాలుష్యం, గంజాయి లాంటి మహమ్మరే కారణమని కాబట్టి గంజాయి ధూమపాన%శీ% లాంటి వాటికి ఎవరూ వెళ్లకూడదని ఒకవేళ ఈ అలవాటు ఎవరికైనా ఉన్నా ఈ కాలుష్యానికి దూరంగా ఉండాలని వాయు కాలుష్యం జరగకుండా జాగ్రత్త వహించాలని ధూమపానం వల్ల తాగే వారికి ఏ కాకుండా పక్క వారిపై కూడా ప్రభావం చూపుతోందని, వాతావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతోందని అందువల్ల నేటి యువత మొక్కలు నాటే పనిని చేపట్టాలని పట్టణ ప్రాంతంలో గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుందని వర్షాలు పడతాయని యువత ఆ వైపు ఆలోచన చేయాలని ఆయన కోరారు.

# రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



నేరేడుచర్ల, తీన్మార్ న్యూస్ ఆగస్టు 20): దిర్శించర్లలో మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకల్లో పూలదండలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు గోమొదల వెంకట సైదులు మాజీ జెడ్పిటిసి రాపోల్ నరసయ్య ఐఎన్టియుసి అధ్యక్షులునన్నే ఫంగ శ్రీనివాస్ మార్కెట్ డైరెక్టర్ పడిగా పాటి సైదిరెడ్డి జొన్నలగడ్డ సైదులు మరియు బుచ్చిబాబు రావణ బోయిన గురవయ్య నక్క శంబి రెడ్డి బుర్రి నర్సయ్య గోపాల్ రెడ్డిపోకల కార్ వినోద్ కొండ బుచ్చిబాబు మాతంగి లచ్చయ్య పాత కోటి పెద్ద లచ్చయ్య కాంగ్రెస్ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నవారు.

# మాజీ జెడ్పిటిసి ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల కేంద్రంలో మంగలవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా మాది జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. మన మన భారతదేశం కోసం ప్రాణాలు అర్పించినటువంటి గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ మొట్టమొదట మన భారతదేశానికి ఐటీ టెక్నాలజీ తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మన రాజీవ్ గాంధీ ఆర్థికంగా మన భారతదేశాన్ని ముందుకు తీసుక వచ్చిన నటువంటి వ్యక్తి మన రాజీవ్ గాంధీ గ్రామపంచాయతీలకు రాజీవ్ గాంధీ హయాంలోనే నిధులను కేటాయించడం జరిగింది. అటువంటి నాయకుడు మాజీ ప్రధాని జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి బుచ్చన్న, పెద్దలు పుల్లన్న, మాజి స్కూల్ చైర్మన్ సూర్య, రవి, ప్రవీణ్ కుమార్ రెడ్డి టిఎంఆర్ నాయకులు రాఘవేందర్ గట్టు రాజశేఖర్ చెన్న కేశవులు వందల బాలకృష్ణయ్య మైనార్టీ నాయకులు జావిద్ సూర ప్రభాకర్ ఆర్టీసీ డ్రైవర్ జయరాములు సత్యనారాయణ కురుమూర్తి కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎంఎల్ఏ రేవూరి ఘన నివాళ్లు



గీసుగొండ, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతిని మంగళవారం గీసుగొండ మండలం కొనాయిమాకుల క్రాస్ రోడ్ వద్ద గల దివంగత రాజీవ్ గాంధీ విగ్రహానికి పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతికకు రాజీవ్ గాంధీ ఆద్యుడని, దేశానికి సుస్థిరత పాలన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు.

# జూనియర్ కళాశాలలో సాదం పుల్లమ్మ కళావేదిక ప్రారంభం




నేరేడుచర్ల, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవి విరమణ పొందిన అధ్యాపకులు సాదం ఆదినారాయణ సతీమణి సాధం పుల్లమ్మ స్మారక జ్ఞాపకార్థం నిర్మించిన కళావేదికను మంగళవారం ప్రారంభించారు. ఆదినారాయణ కుమారులు సాదంకోటేశ్వరరావు, సాదం శ్రీనివాసరావు లు ఐదు లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వగా ఈ కళావేదికను నిర్మించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాలయాల్లో వసతులు ముఖ్యం కాదని మెరుగైన విద్యను అభ్యసించడమే ప్రధానమన్నారు. ఆంగ్ల భాషతో పాటు తమకు ఇష్టమైన సబ్జెక్టును అభ్యసించి పట్టు సాధించాలన్నారు, అనంతరం దాతలను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు సాదం శ్రీనివాసరావు, సాదం ఉష, విజయ కుమారి, శైలజ, నేరేడుచర్ల మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ, కోదాడ ఇన్ చార్జి ప్రిన్సిపల్ లక్ష్మయ్య, కళాశాల సిబ్బంది మద్దిమడుగు సైదులు, ప్రణతి, కేవల్ నరసింహ, కర్నాటి శ్రీనివాస్, వనపర్తి శ్రీనివాస్, జానకిరామ్ రెడ్డి, హోంగార్డ్ నటరాజ్, నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై ఏర్పడిన గుంతల పూడ్చివేత



ఏటూరు నాగారం, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని జాతీయ రహదారిపై ఏర్పడిన గుంత పూడ్చి వేయడం జరిగిందని నేషనల్ హై వే ఈఈ కె. మనోహర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఏటూరు నాగారం - చిన్నబోయినపల్లి ప్రధాన జాతీయ రహదారిపై భారీ వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలను నేషనల్ హైవే అధికారులు, జాతీయ రహదారిని పరిశీలించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి రోడ్డు లేవలింగ్ చెయడం జరిగినదని తెలియపరిచారు.

# గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

### సంప్రాదాయాలకు చిహ్నాం బోనాల పండుగ



పెబ్బేరు, ఆగస్టు20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రాదాయాలకు చిహ్నమైనా బోనాల పండుగను పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు బోనాలతో పెద్ద సంఖ్యలో పోచమ్మ గుడికి భారులు తీరారు. బోనాల పండుగ సందర్బంగా గ్రామస్తులు ఆలయాన్ని అందమైనా రంగులతో ముస్తాబు చేశారు. శ్రావణ మాసంలో గ్రామదేవతలను కొలిచి బోనాలు సమర్పిస్తే సంవత్సరమంతా అమ్మవారి దయా కటాక్షము తమపై ఉండాలని అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించడం అనాదిగా తెలంగాణలో వస్తున్నా సంప్రాదాయం మహిళ భక్తులు పవాసదీక్షలతో బోనాలను నెత్తిమీద పెట్టుకోని ఊరేగింపుగా తీసుకు వచ్చి అమ్మవార్లకు సమర్పించారు. చిన్నారులు కూడ బోనాలు మోయడం విశేషం. ముఖ్యంగా డప్పులతో అటపాటలతో అద్యాత్మికం గా బోనాల జాతర కొనసాగింది. ఈసందర్బంగా పలువురు భక్తులు మాట్లాడుతూ ప్రకృతిని కొలిచే సంప్రాదాయం తెలంగాణ సంస్కృతి లో ఉన్నదని శ్రావణ మాసంలో గ్రామాల్లో వర్షాలకు చిన్నపిల్లలకు, పెద్దలకు అంటురోగాలు వ్యాపించకుండా గ్రామదేవతలకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం తెలంగాణలో అనాదిగా వస్తున్నా అచారమని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ డిగ్రీ కళాశాలలో మస్కిటో డే

జగిత్యాల: :ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 20 మస్కిటో డే ను పురస్కరించుకొని విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా వ్యాప్తిలో ఆడ అనాఫిలిస్ దోమ ప్రమేయంను 1897 లో సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్న ఆగస్టు 20వ తారీకును పురస్కరించుకొని మస్కిటోడే ను ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందని ఎన్ సంగీత రాణి జంతు శాస్త్ర అధ్యాపకు రాలు స్వాగత వచనాలు అందించారు. జంతుశాస్త్ర విభాగ అధిపతి అయిన కుమారి జి నీరజ మాట్లాడుతూ దోమలు మలేరియా, చికెన్ గునియా, డెంగ్యూ లాంటి అనేక ప్రమాదకర వ్యాధులకు వాహకాలుగా ఎలా పని చేస్తాయో, మానవుల రక్తాన్ని ఆహారంగా స్వీకరించే క్రమంలో వాటి లాలాజలంలో ఉన్న అనేక వ్యాధికారక పరాన్నజీవుల దశలను మానవుడి రక్తంలోకి చేరవేయడం ద్వారా అనేక వ్యాధులకు ఎలా కారణం అవుతున్నాయో వివరించారు. తదుపరి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ ప్రసంగిస్తూ పరిసరాల పరిశుభ్రత లోపించడం, నీరు నిల్వ ఉండడం వల్ల వ్యాధులు ప్రబలుతున్నాయని, వీటిని నివారించడానికి వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత తో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, ప్రమోద్ కుమార్, వర ప్రసాద్, వాసవి, రామచంద్రన్, సుజాత, మల్లికార్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన చలిగంటి నరేష్



గరిడేపల్లి, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల నూతన ఎస్ఐగా చలిగంటి నరేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని చెప్పారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానన్నారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించేవారి సమాచారం తనకు అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈయన గతంలో నూతనకల్ స్టేషన్ నుంచి విఆర్ కి బదిలీ అయి విఆర్ నుంచి గరిడేపల్లి ఎస్ఐ -2 గా బదిలీ పై వచ్చి ఇక్కడే విధులు నిర్వహిస్తూ ఎస్ఐ గా ప్రమోషన్ పొందారు. విధినిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

# మేడ్చల్ లో పలు ప్రాంతాలు జలమయం

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలో సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం దంచి కొట్టింది. దీంతో పట్టణంలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలోకి వెళ్లాయి. దీంతో రోడ్డు పై నీటి గుంటలు ఏర్పడి వాహనా దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో స్కూలుకి వెళ్లే విద్యార్థులు తల్లిదండ్రులు ఉద్యోగస్తులు భారీ వర్షం ఇబ్బందులకు గురయ్యారు. దీంతో ప్రజలు అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు కోరుతున్నారు.

# నమ్మిన వారికి ఎప్పుడూ అండగా ఉంటా

### తూడి శ్రీనివాసరెడ్డి



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల సమన్వయకర్త తుడి శ్రీనివాస్ రెడ్డి అల్వాల గ్రామానికి చెందిన బాలకృష్ణ తను ఉండడానికి రెండు రూములతో చిన్న రేకుల షెడ్డుతో ఇల్లు నిర్వహించుకున్నాడు కానీ పైసలు సహకారం లేక తను నిర్వహించుకున్న ఇల్లుకి దర్వాజాలు మరియు తలుపులు పెట్టుకోలేకపోయాడు ఈ విషయాన్ని మండల నాయకునికి శ్రీనివాస్ రెడ్డికి తెలియజేసిన వెంటనే తన సహాయంగా నూతనంగా నిర్వహించుకుంటున్న ఇంటికి తలుపులు మరియు దర్వాజాలను ఇప్పించినారు అల్వాల గ్రామానికి చెందిన యువకులు బాలకృష్ణకి ఈ అవసరం ఉందని తెలియజేసిన వెంటనే తను స్పందించి ఒక్క రోజులోనే దర్వాజా మరియు తలుపులను బాలకృష్ణకి పంపించడం జరిగినది. యువ నాయకుడు కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి మాట్లాడుతూ మండల్ నాయకుడు తుడి శ్రీనివాస్ రెడ్డి తన గ్రామానికి చెందిన బాలకృష్ణకి సహాయం చేసినందుకు చాలా సంతోషంగా ఉ ందని తుడి శ్రీనివాసరెడ్డికి అన్ని విధాలుగా మేము వెంట ఉండి సహకరిస్తామని తెలియజేశారు తను వెంట ఉన్న నమ్మిన కార్యకర్తలకి అండగా ఉంటూ అవసరాలను తీరుస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఏదన్నా విషయం తెలియజేసిన వెంటనే దానికి అనుకూలంగా స్పందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తుడి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు వీటిని కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డితో పాటు కాసిం, అహ్మద్, బాలకృష్ణ చేతికి అందజేశారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### దేశానికి కాంగ్రెస్ పార్టీతోనే స్వేచ్ఛ సుభిక్ష పరిపాలన

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



దేవరకద్ర, ఆగస్టు 20(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని సోమవారం నాడు నవ భారత నిర్మాత నవ యువతకు స్ఫూర్తి ప్రదాత మాజీ ప్రధాని, భారత రత్న గ్రహీత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులుఅర్పించారు. అనంతరం, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ పార్టీతోనే స్వేచ్ఛ, సుభిక్ష పరిపాలన వస్తోందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేశారని కొనియాడారు. రాజీవ్ గాంధీ దేశం కోసం చేసిన సేవలు మర్చిపోలేమన్నారు. భారత దేశ పంచాయతీ వ్యవస్థను, టెలికం రంగాన్ని ఆయనే తీసుకురావడం జరిగిందన్నారు. ప్రధానమంత్రిగా ఉన్నంతకాలం బడుగు బలహీన వర్గాలకు, పేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాజీవ్ గాంధీ ఆశలను కొనసాగించాలంటే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. యువతకి 18 ఏళ్ల ఓటు హక్కు కలిపించడం, శాస్త్ర, సాంకేతిక రంగంలో విప్లవాత్మక నిర్ణయాలు చేపట్టడం రాజీవ్?గాంధీకే దక్కిందని అన్నారు. రాజీవ్ గాంధీ కుటుంబం దేశ సేవకు అంకితమయ్యిందని వారి మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న,మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, శేఖర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ విజయ్, నాయకులు టిసి నాగన్న, నాయకులు జగదీష్,వడ్డే కృష్ణ, రామకృష్ణ, వెంకట్ నారాయణ, గోపి స్వామి, హనుమాన్ రావ్,రామచంద్రయ్య, సత్య శిలారెడ్డి, వేమన్న, రాఘవేందర్, అంజద్ హాలీ, రాములు, వెంకటన్న, శ్రవణ్ కుమార్, మధు, శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

### మాజీ మండల అధ్యక్షులు రహమతుల



ఆత్మకూర్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రహమతుల మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగంలో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు సాంకేతిక విప్లవం ద్వారా భారత దేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మేధావి తన చివరి ఊపిరి ఉన్నంతవరకు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అవిశ్రాంత ధీరుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, మండల నాయకులు పుల్లారి గణేష్, వెంకట్ నర్సింగ్ రావు, గడ్డమీది అశోక్, ఎస్.టి.డి శ్రీనివాసులు, గాలి పంపు శ్రీనివాసులు, మెకానిక్ షబ్బీర్, మధు, మణి వర్ధన్ రెడ్డి, ఆటో పరమేష్ ,హజ్మతుల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ గారి 80వ జయంతి వేడుకలు

### నివాళ్లర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్



ములుగు, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి చంద్ పాషా ఆధ్వర్యంలో భారత రత్న దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ విచ్చేసి కేట్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఐరన్ లేడీ అఫ్ ఇండియా దివంగత ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరమ్మ మూడవ కుమారుడు రాజీవ్ గాంధీ 1984 అక్టోబర్ 31 న తల్లి మరణంతో ఉత్తర ప్రదేశ్ నుండి అమేది లోక్ సభ పార్లమెంట్ నియోజకవర్గం నుండి 1981లో పోటీ చేసి ఎన్నిక అయ్యారు తల్లి మరణంతో కాంగ్రెస్ పార్టీ తన భుజస్కంధాలపై వేసుకొని 1984లో దేశ భవిష్యత్తు కోసం 40 సంవత్సరాల వయసులోనే భారతదేశ ప్రధానమంత్రిగా అతిపిన్న వయసుకుడు చరిత్రలోకి ఎక్కారు, తదుపరి ఎన్నికలలో అత్యధిక స్థానాలలో అత్యధిక మెజారిటీ మెజారిటీని సాధించి రెండవసారి ప్రధానమంత్రి అయ్యారు రాజీవ్ గాంధీ ప్రభుత్వ%శీ% లో ఆధునీకరణ, ఉదారికరణ పై దృష్టి సారించింది మొదటిసారిగా కంప్యూటర్లు,టెలి కమ్యూనికేషన్ వంటి రంగాలలో ఆయన అనేక ముఖ్యమైన సంస్కరణ ప్రవేశపెట్టాడు రాజీవ్ గాంధీని భారత దేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు, దేశంలో కంప్యూటరైజేషన్, టెలి కమ్యూనికేషన్ విప్లవం యొక్క ఆయనకే చెందుతుందని, స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేసిన ఘనత ఆయనకే చెందుతుందని, ఓటు హక్కును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు వేసే హక్కును కల్పించారు, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతనలో ఎన్నో చేసిన ఘనత ఆయనకే చెందుతుందని, 1991 లో మే 21న రాజీవ్ గాంధీ గారు తమిళనాడులో శ్రీ పేరంబుదుంబూరు లో ఎన్నికల ప్రచారంలో ప్రచారం చేస్తున్న సందర్భంలో బాంబు దాడిలో స్వర్గస్తులైనారు. దేశం కోసం ప్రణాలచ్చిన కుటుంబ ఒక్క గాంధీ కుటుంబం మాత్రమే అని రాజీవ్ కి ఘనంగా నివాళ్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి,జడ్పీటీసీ నామకారం చంద్ గాంధీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు నల్లెల భారత్, బండి శ్రీను వారితో పాటు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప శిల్పకళ వైభవం అద్భుతం

### – రూ.90 కోట్ల నిధులతో శృతి వనం ఏర్పాటుకు ప్రతిపాదనలు

### అన్ని హంగులతో రామప్ప రిజర్వాయర్ అభివృద్ధి

### మంత్రి జూపల్లి కృష్ణారావు



వెంకటపూర్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తుందని, జిల్లాలోని కాకతీయ కట్టడాలు అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రానున్న రోజులలో ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారిపోతుందని అభిప్రాయపడ్డారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లతో కలిసి వెంకటాపూర్ మండలంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎనమిది వందల సంవత్సరాల క్రితం నిర్మించిన రామప్ప ఆలయం నేటికి చెక్కుచెదరకుండా ఉందని, అప్పటి కాకతీయులు వారి మేధస్సును వినియోగించి భారీ రాయిలతో శిల్పాలను చెక్కి అద్భుతంగా అమర్చారని ఇలాంటి కట్టడాలు నేటి సమయంలో కట్టను ఎవరి తరం కాదని అన్నారు. ఇక్కడి ప్రాంతంలో పర్యటించే పర్యాటకులకు కనీస వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో చర్యలు తీసుకుంటున్నామని, రామప్ప సరస్సులో నీరు సమృద్ధిగా ఉండటం సంతోషకరమని



అన్నారు. ప్రతి నెలలో ఎమ్మెల్యే లు, మంత్రులు ఒక్కసారైనా పర్యాటక ప్రాంతాల్లో పర్యటించాలని దీంతో మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని అన్నారు. ఇక్కడి పర్యాటక ప్రాంతాలను జాతీయ అంతర్జాతీయ గుర్తింపు పొందడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ 90 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా యంత్రాంగం ద్వారా మంత్రికి నివేదిక సమర్పించడం జరిగిందని, 14 సంవత్సరాల క్రితం లక్నవరంలో ఉయ్యాల వంతెన ఏర్పాటు చేయడంతో పర్యాటకులను అత్యధికంగా ఆకర్షిస్తుందని అదే తరహాలో రామప్ప సరస్సులో ఉయ్యాల వంతెన ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు.

**రామప్ప ప్రాంతంలో ప్రసాద్**

పథకం ద్వారా పనులు కొనసాగుతున్నాయని, గోదావరి పరిహక ప్రాంతాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తే పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలోని రామప్ప, లక్నవరం సరస్సులు ఉండగా, మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ ప్రాంతంలో స్మృతి వనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. రామప్పలో పర్యాటకులకు అన్ని వసతులు కల్పించడంతో పాటు రిజర్వాయర్ ను అన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని అన్నారు. ములుగు జిల్లాల్లో అందమైన అడవులు, పర్యాటక ప్రాంతాలు, జలపాతాలు, గోదావరి పరివాహక ప్రాంతాల చుట్టూ ఉన్న కట్టడాలను మరింత అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక శాఖను అద్భుతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పి షభరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు, జిల్లా మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

### మట్టితో చేసిన వినాయక విగ్రహాలు వాడాలి

### డీజే కు అనుమతి లేదు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్



ఆత్మకూర్, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): మట్టితో చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని మట్టి వినాయక విగ్రహాల స్థాపనపై మంగళవారం రోజు వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ వినాయక మండపాల నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన వినాయక విగ్రహాలను వాడడం వల్ల వాటిని నదిలో విమర్జనం చేయడం వల్ల



నీరు మరియు పర్యావరణం కాలుష్యం అవుతుందని కావున మట్టితో చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన అన్నారు. అదేవిధంగా వినాయక విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి సమాచారాన్ని యాప్ లో పొందుపరచాలని వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వినాయక నిమజ్జనం రోజు డీజే కు అనుమతి లేదని పోలీసు వారి నియమ నిబంధనలను తప్పనిసరిగా ఆత్మకూర్ అమరచింత మదనాపూర్ మండల కేంద్రాల ప్రజలు తప్పనిసరిగా పాటించి పర్యావరణ పరిరక్షణకు ఆదర్శం కావాలని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్, పట్టణ పెద్దలు, యువకులు, వినాయక మండపాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తా

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




హన్మకొండ జిల్లా, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): గ్రీన్ ఫీల్డ్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తా రైతులు ఎవరు అధైర్యపడవద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి రైతులను కోరారు. పరకాల నియోజకవర్గంలో సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం గీసుగొండ మండలం కోనాయిమాకుల వద్ద గల పి ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఆర్ డి ఓ,ఎం ఆర్ ఓ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి భూములు కోల్పోతున్న రైతుల అభ్యంతరాలు, అపరిష్కతంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూములు కోల్పోతున్న రైతులు తమ అభిప్రాయాలను తన దృష్టికి తీసుకొని వస్తే రైతులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిహారం అందించే విషయంలోనూ రైతులకు న్యాయం జరిగేలా తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలు గ్రామాల బాధిత రైతులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లి మాట్లాడించాలని భూమికి భూమి ఇవ్వాలని, పరిహారం పెంచాలని, రైతు కుటుంబాల పిల్లలకు ఉద్యోగవకాశం కల్పించాలని అధికారులు ఉద్దేశపూర్వకంగా తమకు అన్యాయం చేస్తున్నారని రైతులు తమ అభ్యంతరాలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గత ఐదు సంవత్సరాల నుంచి ప్రజా ప్రతినిధులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తానని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని తాను అండగా ఉంటానని రైతుల హక్కులను రక్షించడానికి తాను కృషి చేస్తానని అన్నారు. గత పాలకుల వైఖరి వల్లే రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఇది రైతు ప్రభుత్వమని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉ ండే ప్రభుత్వమని ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు గతంలోనే తగు సూచనలు ఇవ్వడం జరిగిందని ప్రభుత్వ నిబంధనల మేరకు బాధితులకు అనుకూలమైన పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అభివృద్ధికి ఆటంకం కలిగించకుండా రైతులు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు.

# 4వ బెటాలియన్ ను తనిఖీ చేసిన అడిషనల్ డీజీపీ





మామునూరు, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ అడిషనల్ డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సంజయ్ కుమార్ జైన్ ఐపీఎస్ మంగళవారం వరంగల్ జిల్లాలోని నాలుగవ బెటాలియన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కమాండెంట్ బి.రామ్ ప్రకాష్ అడిషనల్ డిజిపికి పుష్పగుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు. అనంతరం అడిషనల్ డీజీపీ బెటాలియన్ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించి బెటాలియన్ లోని హెడ్ క్వార్టర్ కంపెనీ,బిడబ్ల్యుఓ గ్రూప్, క్యుఎం గ్రూప్, మోటార్ ట్రాన్స్పోర్ట్ విభాగము, ట్రైనింగ్ మెస్, పోలీస్ పెట్రోల్ బంక్, యూనిట్ హాస్పిటల్, బెటాలియన్ ఫైరింగ్ రేంజ్ లను తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిజిపి మాట్లాడుతూ సిబ్బంది అందరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని అన్నారు. అలాగే సిబ్బంది సంక్షేమం గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, వీరన్న రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శోభన్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ, మరియు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి జూపల్లి

### రూ. 12.15 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారిని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రూ.12.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు మంత్రి జూపల్లి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భక్తుల పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతున్న కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భక్తుల సౌకర్యాలను మెరుగుపరుస్తామని అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం వసతి సదుపాయాలు కల్పిస్తామని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, ఎంపీ కడియం కావ్య, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### రెవెన్యూ యాక్ట్ పై సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలి

### పెండింగ్ ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

### రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబాద్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, ఎం.డేవిడ్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వచ్చే ఐదు రోజులు మరింత వర్షాలు పడే అవకాశం ఉన్నందున కలెక్టర్లు జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు, పాఠశాలలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే రెవెన్యూ యాక్ట్ పై రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో 23 లేదా 24 తేదీలలో జిల్లా స్థాయిలలో మేధావులు, సీనియర్ సిటిజన్స్, సీనియర్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులు అధిక శాతం పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిశీలించి అర్హత గల దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించి సరియైన వాటిని పరిష్కరించాలన్నారు. రెవెన్యూ, ఎల్ఆర్ఎస్ లకు సంబంధించి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని మంత్రి కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డిఓలు అలివేలు, నరసింహారావు, డిపిఓ హరిప్రసాద్, ఆర్అండ్బి ఈఈ బిమ్లా నాయక్, తహసిల్దార్స్ భద్రకాళి, భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాల ఏర్పాట్ల పై కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమీక్ష

### సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే నాయిని దిశా నిర్దేశం








ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

హన్మకొండ, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): హనుమకొండ ఐడిఓసి కార్యాలయంలో ఖాజీపేట హాజ్రాత్ సయ్యద్ షా అఫ్జల్ బియబాని దర్గా, ఉర్సు ఉత్సవాల ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. వారం రోజులపాటు సాగె ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో నగర్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రాంరెడ్డి, దర్గా పిఠాధిపతి ఖుస్రు పాషా, జి డబ్ల్యు ఎంసి కమిషనర్ తానజీ వాకడే మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఉత్సవాల ఏర్పాట్లకు విద్యుత్తు శాఖ, నీటి సరఫరా, ఆర్ అండ్ బి, వైద్య శాఖ, పోలీస్ శాఖ, ట్రాఫిక్, రైల్వే శాఖ అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. గతంలో జరిగిన ఆటుపోట్లను ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఎలాంటి ఘటనలు జరగకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజా రవాణా అధికంగా సాగుతునే తరుణం కాబట్టి ట్రాఫిక్ పోలీస్ శాఖ వారు అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ జరగాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటి ఉత్సవం కాబట్టి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. హేమరపాటు నిశితంగా ఉన్న సహించేది లేదన్నారు.

# లక్నవరం చెరువును పరిశీలించిన రాష్ట్ర మంత్రులు జూపల్లి, సీతక్క





గోవిందరావు పేట, ఆగస్టు 20 (తీన్మార్ న్యూస్): మంగళవారం గోవిందరావు పేట మండలం బస్సాపూర్ గ్రామంలోని లక్నవరం చెరువును రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తొ కలిసి సందర్శించి, బోటింగ్ చేశారు. లక్నవరం ఐర్లాండ్ లోని ఉడెన్ కారేజీలను పరిశీలించారు. పర్యాటకుల వసతుల గురించి అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పి షభరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు, జిల్లా మండల అధికారులు పాల్గొన్నారు.

# మెడిగడ్డ ప్రాజెక్టు ఇంజనీర్ల సరికొత్త చర్చ

### బలైయ్యేనా.?.. బయటపడేనా.?



మల్హార్ రావు: కోటి ఎకరాల మాగాణికి నీరందించే సంకల్పంతో నిర్మించిన కాళేశ్వరం మెడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణం తీరుపై విచారణ జరుగుతున్న క్రమంలో ఇరిగేషన్ ఇంజనీర్లు కొంతమంది అంతర్మథనానికి గురవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అట్టహాసంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు అక్రమాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. గత సంవత్సరం అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన పిల్లర్లు కుంగిపోయిన సంగతి తెలిసిందే. దీంతో కాళేశ్వరం నిర్మాణంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇందులో భాగంగా విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం మేడిగడ్డ బ్యారేజికి సంబంధించిన అవకతవకలపై క్షేత్ర స్థాయి విచారణ చేసింది. ఇందుకు సంబంధించిన మధ్యంతర నివేదికను విజిలెన్స్ విభాగం అడిషనల్ డీజీ సివి ఆనంద్ జస్టిస్ ఘోష్ కమిటీకి మధ్యంతర నివేదిక ఇచ్చారు. ఈ నివేదికలో 21 మంది ఇంజనీర్లు వైఫల్యాలను ఎత్తిచూపినట్టుగా ప్రచారం జరుగుతోంది. దీంతో కాళేశ్వరం ఇంజనీరింగ్ వర్గాల్లో బాధ్యులెవరు..? బాధితులు ఎవరో అన్న చర్చ సాగుతోంది.

అప్పుడలా..

ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టుకు రీడిజైన్ చేసిన కేసీఆర్ ప్రభుత్వం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద మూడు బ్యారేజీలు, కన్నెపల్లి, సిరిపురం, గోలివాడల వద్ద మూడు పంప్ హౌజుల నిర్మాణం చేపట్టింది. అయితే అప్పుడు క్షేత్ర స్థాయిలో ఉంటూ వేగవంతంగా పనులు చేసిన ఇంజనీర్లకు సరైన గుర్తింపు రాలేదన్న ఆవేదన వ్యక్తం అయిన సంగతి తెలిసిందే. సీఎంతో పాటు ఉన్నతాధికారుల వద్ద కొంతమంది సీనియర్ ఇంజనీర్లు క్రెడిట్ తమదేనని చెప్పుకున్నారని దీంతో అప్పుడు నిర్విరామంగా శ్రమించిన తమకు ఎలాంటి గుర్తింపు రాకుండా పోయిందన్న వేదన వ్యక్తం అయింది. రాత్రనక, పగలనక కష్టపడ్డ చాలామంది ఇంజనీర్ల శ్రమకు తగినట్టుగా గుర్తించలేదన్న ఆవేదన కనిపించింది. అయితే తాజాగా విజిలెన్స్ విభాగం అధికారులు జస్టిస్ ఘెష్ కమిటీకి ఇచ్చిన నివేదికలో 21 మంది ఇంజనీర్ల వైఫల్యాలే కారణమని తేల్చినట్టుగా వెలుగులోకి రావడంతో ఈ ఉచ్చులో తాము ఇరక్కుంటున్నామన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. సకాలంలో పని పూర్త చేసినప్పుడు బాగా పనిచేశారన్న కితాబు అందుకోకపోగా, ఇప్పుడు మాత్రం తమలోని కొంతమంది ఇంజనీర్ల తప్పిదాలు ఉన్నాయని గుర్తించడంతో రెంటికి చెడ్డా రేవడిలా తమ పరిస్థితి మారిపోయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. సర్కారు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయడంలో కృతార్థులమైనప్పటికీ ఫలితం లేకపోగా%ొ% నిర్మాణంలో జరిగిన అవకతవకల విషయంలో మాత్రం తమనే నిందించే పరిస్థితి వస్తోందా అన్న భయం ఇంజనీర్లను వెంటాడుతోంది.

ఆ రెండింటి పైనా..

మరో వైపున జస్టిస్ ఘోష్ కమిషన్ అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించడంతో ఇప్పటి వరకు మేడిగడ్డకే పరిమితం అయిన విచారణ నివేదిక త్వరలో ఆ రెండు బ్యారేజీలపై కూడా సిద్ధం కాక తప్పేలా లేదు. దీంతో మరికొంతమంది ఇంజనీర్లు కూడా ఈ వ్యవహారంలో ఇరుక్కునే ప్రమాదం ఉంటుందేమోనన్న చర్చ కూడా సాగుతోంది. దీంతో ఎటువైపు తమకు ఉపద్రవం ముంచుకొస్తుందోనన్న ఆందోళన కాళేశ్వరం ఇంజనీరింగ్ వర్గాలను వెంటాడుతోంది.

# హైదరాబాద్ వాసులకు పోలీసులు మరో అలర్ట్

హైదరాబాద్: నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిగణలోకి తీసుకుని కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చారు.అయితే. నగరంలో భారీ వాహనాలు యథేచ్ఛగా తిరుగుతున్నాయని తద్వారా మిగతా వాహనదారులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని పలువురు నగరవాసులు పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రైమ్ టైంలోనే భారీ వాహనాలు రోడ్లపై తిరుగుతుండటంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి. ఆఫీసులకు వెళ్లే వారికి స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే వారికి ఇబ్బందిగా మారినట్టు పోలీసుల దృష్టికి వచ్చింది. అంతేకాకుండా ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని పోలీసులు గమనించారు.ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ పోలీస్ కమిషనర్ తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించటంతో పాటు ప్రమాదాల నివారణకు నగరంలోకి పలు వాహనాల రాకపోకలను రద్దు చేస్తూ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ నేఫథ్యంలోనే భారీ వాహనాలు, నేషనల్ పర్మిట్ లారీలు, లోకల్ లారీలు డీసీఎంలు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే ప్రైవేటు బస్సులపై ఆంక్షలు విధించారు. లోకల్ లారీలు, భారీ వాహనాలకు ఉదయం 7 గంటల తర్వాత నగరంలోకి ఎంట్రీ లేదని నిబంధనలు జారీ చేశారు.ఇఖ వివిధ రాష్ట్రాల నుంచి హైదరాబాద్ వచ్చే ప్రైవేటు బస్సులకు ఉదయం 8 గంటల తర్వాత నగరంలోకి ఎంట్రీ లేదని ఆదేశించారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రైవేటు బస్సులను నగరంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేసేశారు. నగరంలోకి భారీ వాహనాలు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను తీసుకోవాలని ఆదేశించారు. రాత్రి 11: 00 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు సామాగ్రిని తరలించే స్థానిక వాహనాలను అనుమతిస్తామని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్లోని 94 మార్గాల్లో ఈ నిబంధనలు వర్తిస్తాయని సీపీ వివరించారు. కేటాయించిన సమయానికి మించి భారీ వాహనాలు నగరంలోని రోడ్ల మీద తిరుగుతున్నాయని, పోలీసులకు ఇప్పటికే పలు కంప్లైంట్లు వచ్చాయి. ఇక 2 రోజుల క్రితం హబ్సిగూడలో లారీ ఢీకొని ఓ పదో తరగతి విద్యార్థిని మృతి చెందిన ఘటనకు కూడా ఇదే కారణమని స్థానికులు విరుచుకుపడగా,పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# చివరి ఆయకట్టు వరకు నీరందించాలి

మాడుగులపల్లి: వరదకాలువ కింద ఆయకట్టు చివరి భూములకూ నీరందించాలని కోరుతూ అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు సోమవారం నల్లగొండ జిల్లా మాడుగుల మండల కేంద్రంలోని అద్దంకి–నార్కట్పల్లి హైవేపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.. 18 రోజుల కిందట వరద కాలువకు మంత్రులు నీటిని విడుదల చేశారన్నారు. కానీ వరద కాలువల్లో పెద్దపెద్ద చెట్లు, రాళ్లు ఉండటంతో గండ్లు పడ్డాయన్నారు. వాటిని పూడ్చేందుకు అధికారులు వారం రోజులు సమయం తీసుకున్నార న్నారు. తూముల నిర్వహణను ఇరిగేషన్ అధికారులు పట్టించుకోక పోవడం వల్ల పై భాగంలో ఉండే రైతులు ఇష్టారీతిగా నీటిని తరలించు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చివరి ఆయకట్టులో ఉన్న మాడుగులపల్లి, దాచారం, చెరువుపల్లి, ఇందుగుల కొంత భాగం, మర్రిగూడెం, తోపుచెర్ల చివరి పొలాలకు నీరు అందడం లేదన్నారు. చివరి ఆయకట్టు వరకు నీటిని చేర్చే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని, రైతుల్ని ఆదుకోవాలని కోరారు. చివరి ఆయకట్టు వరకు నీరందించని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతుల ధర్నాతో హైవేపై సుమారు మూడు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రైతుల వద్దకు వచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామీనివ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు అశోక్రెడ్డి, శ్రీకర్, మల్లారెడ్డి, వెంకటరెడ్డి, భూపతిరెడ్డి, చారి, సుధాకర్ రెడ్డి, అశోక్, వెంకన్న, వెంకటరెడ్డి, రాంరెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఊడిపోతున్న ఆర్టీసీ బస్సుల భాగాలు..

నిజామాబాద్: ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం.. బస్సు ఎక్కగానే మనకు పెద్ద పెద్ద అక్షరాలతో ఈ కొటేషన్ కనిపిస్తుంది. కానీ.. ఇటీవల జరుగుతున్న ఘటనలతో దీనిపై సెటైర్లు పేలుతున్నాయి. తాజాగా.. ఆర్టీసీ బస్సు రన్నింగ్‌లో ఉండగానే బస్సు పార్టులు కిందపడ్డాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు.టీజీఎస్ ఆర్టీసీకి చెందిన బస్సులకు సంబంధించి తరుచూ ఏదో ఒక ఘటన జరుగుతోంది. ఇటీవల బస్సు వెనక ఉండే రెండు చక్రాలు ఊడిపోయన ఘటన మరువకముందే.. మరో ఘటన జరిగింది. తాజాగా బస్సు రన్నింగ్‌లో ఉండగానే పార్టులు ఊడిపోయి రోడ్డుపై పడ్డాయి. నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల కేంద్రంలో ఈ ఘటన జరిగింది. టీఎ 31 జె 0054 బస్సు రన్నింగ్‌లో ఉండగా బస్సు పార్టులు ఊడిపోయి రోడ్డుపైన పడ్డాయి. పెద్ద శబ్దం రావడంతో.. బస్సులో ఉన్న ప్రయాణికులు, రోడ్డుపై ఉన్నవారు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటన లో ఎవ్వరికీ ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కింద పడిపోయిన పార్టులను బస్ డ్రైవర్, కండక్టర్ తీసుకొని మళ్లీ ప్రయాణం మొదలు పెట్టారు. అయితే.. ఏ పార్ట్ ఊడిపోయింది.. బస్సుకు ఏమైందనే వివరాలను డ్రైవర్ గానీ.. కండక్టర్ గానీ చెప్పలేదు..ఇటీవల కూడా ఆర్టీసీ బస్సులు ప్రమాదాలకు గురయ్యాయి. నిర్మల్ డిపోకు చెందిన బస్.. జగిత్యాల నుంచి వెళుతుండగా మొరపెల్లి వద్ద ప్రమాదం జరిగింది. 50 మంది ఎక్కాల్సిన ఆ బస్సులో 170 మంది ఎక్కారు. ఒవర్ లోడ్ కారణంగా బస్సు వెనకాల రెండు టైర్లు ఊడిపోయాయని చెబుతున్నారు. ప్రమాదం సమయంలో బస్సులో ఎక్కువ మంది మహిళలు పిల్లలే ఉన్నారు. ఆ ఘటన మరువక ముందే ఉట్కూరు ఘటన జరిగింది.

దీంతో ఆర్టీసీపై సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. ఆర్టీసీ బస్సులో ప్రయాణంపై నెటిజన్లు వ్యంగంగా స్పందిస్తున్నారు.ఇటీవల వరంగల్ జిల్లాలో బస్సు ప్రమాదం జరిగింది. ఓ ఆర్టీసీ బస్సు ఇద్దరిని బలి తీసుకుంది. కుమారుడి పెళ్లి కార్డులు పంచేందుకు అన్న కొడుకుతో కలిసి వెళ్లిన వరుడి తండ్రిని.. అతని సోదరిని కుమారుడిని బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కోనాయిమాకుల వద్ద జరిగింది. వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. ఆర్టీసీ బస్సుల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఇలా వరుస ఘటనలు జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. రద్దీకి తగ్గట్టు బస్సులు ఏర్పాటు చేస్తే.. అంత మంది ఒకే బస్సులో ఎందుకు ఎక్కుతారని ప్రశ్నించారు.ఆర్టీసీ డ్రైవర్లపై ఒత్తిడి కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. నిబంధనల ప్రకారం ఆర్టీసీ డ్రైవర్ 8 గంటలు డ్యూటీ చేయాలి. కానీ..

డ్రైవర్ల కొరత కారణంగా ఒక్కొక్కరు దాదాపు 14 గంటలు పనిచేస్తున్నామని డ్రైవర్లు వాపోతున్నారు. ఎక్కుల సమయం డ్యూటీ చేసినందుకు ప్రోత్సాహకాలు ఇస్తున్నా.. శారీరకంగా, మానసికంగా అలసిపోతున్నామని చెబుతున్నారు. ఇటు ఆర్టీసీలో డ్రైవర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయడం లేదని యూనియన్ నాయకులు చెబుతున్నారు. దాదాపు 600 వరకు పోస్టులు ఖాళీగా ఉన్నాయని సమాచారం. వీటిని భర్తీ చేస్తే.. డ్రైవర్లపై ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది.

# తెలంగాణలోనూ..బుల్డోజర్ పాలిటిక్స్

హైదరాబాద్, ఆగస్టు 20: త్తర ప్రదేశ్ లో అన్యాయాలకు పాల్పడిన వారిపై, అక్రమాలు చేసిన వారిపై, ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి బుల్డోజర్ ప్రయోగించారు. బుల్డోజర్ బాబాగా ప్రసిద్ధి చెందారు. యోగి మార్క్ బుల్డోజర్ న్యాయం పై కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. తీవ్రంగా దుయ్య బట్టింది. కానీ ఇప్పుడు అదే మార్క్ విధానాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేయాల్సి వస్తోంది.వెనుకటి రోజుల్లో అయితే ప్రభుత్వ భూములను ఆక్రమించాలంటే భయపడేవారు. ఎదుటివారి ఆస్తులను తమ పేరు మీద అక్రమంగా బదిలీ చేయించుకోవాలంటే వణికే వారు. చివరికి చెరువుల వైపు కన్నెత్తి చూసేవారు కాదు. నాలాల వైపు చూపు కూడా తిప్పే వారు కాదు. కానీ ఇప్పుడు అలా లేదు.. అక్రమాలు పెరిగిపోయాయి. అన్యాయాలు సర్వసాధారణమయ్యాయి. ఆక్రమణలు నిత్య కృత్యమయ్యాయి. చెరువులు, కుంటలు, నాలాలు, పక్క వాడి స్థలాలు.. ఇలా అన్ని అన్యాక్రాంతమవుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఈ అక్రమాలు తారస్థాయికి చేరాయి. దీంతో వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. చెరువులు ఆక్రమణకు గురి కావడంతో వరద నీరు వెళ్లేదారి లేక హైదరాబాద్ నగరం మొత్తం చిన్నపాటి ద్వీపకల్పాన్ని తలపిస్తోంది.ఈ పరిస్థితికి చెక్ పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కఠిన చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే సీనియర్ ఐపీఎస్ అధికారి రంగనాథ్ ఆధ్వర్యంలో హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేశారు. హైడ్రా అంటే హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ. ఇప్పటివరకు హైదరాబాదులో హైడ్రా ఆధ్వర్యంలో దాదాపు 70 భవనాలను పూర్తిగా నేలమట్టం చేశారు. శ్రీమంతులు ఎక్కువగా సంచరించే ఓ ఆర్ ఓ, ఎస్వోఎస్ స్పోర్ట్స్ విలేజ్ లోని 12కి పైగా కట్టడాలతో పాటు 50 భవనాలను నేలమట్టం చేశారు. అంతేకాదు ఎఫ్టీఎల్ పరిధిలో ఒక సంస్థ భారీ వెంచర్ వేస్తే.. అందులో ఫ్లాట్లను కొంతమంది కొనుగోలు చేశారు. వాటిల్లో నిర్మాణాలు చేపట్టారు. వాటిని కూడా హైడ్రా అధికారులు కూల్చేశారు.మొయినాబాద్ మండలం అప్పాజిగూడ, చిలుకూరు, గండిపేట మండలం ఖానాపూర్ గ్రామాల్లో అప్పటి భారత రాష్ట్ర సమితి సర్పంచ్ లు భూములు కేటాయిస్తూ అనుమతి పత్రాలు ఇచ్చారు. అయితే ఆ సర్పంచ్ లు 2009 నాటి తేదీలతో వాటిని జారీ చేశారు. అందులో కొంతమంది నిర్మాణాలు చేపట్టారు. అయితే ఆ సర్పంచ్ లు ఇచ్చిన పత్రాలు మొత్తం నకిలీవని తేల్చిన హైడ్రా అధికారులు.. ఆ నిర్మాణాలను పడగొట్టారు. గండిపేట చెరువులో చేపట్టిన నిర్మాణాలను కూడా పడగొట్టారు. ఈ ప్రాంతంలో మాజీ మంత్రులకు, ఇతర రాజకీయ నాయకులకు భారీ భవనాలు ఉన్నాయని హైడ్రా అధికారులు గుర్తించారు. హిమాయత్ సాగర్ లోనూ ఇదే స్థాయిలో నిర్మాణాలు ఉన్నట్టు గుర్తించిన హైడ్రా అధికారులు.. వాటిని కూడా పడగొట్టే పనిలో ఉన్నారు. మరోవైపు ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే ఉన్న నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో ఖానాపురం పోచమ్మ ఆలయం వద్ద చేపట్టిన హోటల్ నిర్మాణాన్ని కూల్చేశారు. ఖానాపూర్ చెరువు శివారులో ఐదు ఎకరాల ఓఆర్వో స్పోర్ట్స్ విలేజ్ లో చేపట్టిన నిర్మాణాలను పడగొ ట్టారు. అయితే ఈ నిర్మాణాలను సుమారు 12 సంవత్సరాల క్రితం చేపట్టారు. ఇందులో ఫంక్షన్ హాల్, పిల్లల గేమ్ జోన్ ఉన్నాయి.

**70 భవనాలు కూల్చివేత**

హైదరాబాద్ లో అక్రమ కట్టడాలపై హైడ్రా ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటివరకు 70 భవనాలతో పాటు పలు ప్రాంతాల్లో ప్రహరీ గోడలు కూల్చివేశారు హైడ్రా అధికారులు. నిన్న గండిపేటలోని ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించారు. ఒక్క గండిపేటలోనే 20కి పైగా భవనాలను కూల్చేశారు. చందానగర్ సర్కిల్ మదీనాగూడ చెరువులో 3, బాచుపల్లిలోని ఎర్రకుంటలో 3, గాజులరామారంలో 42 భవనాలను నేలమట్టం చేశారు. చెరువులను పరిరక్షించడమే తొలి ప్రాధాన్యతగా తీసుకున్నారు అధికారులు.

# రాఖీ పౌర్ణమి నాడు రికార్డు స్థాయిలో ప్రయాణికులు

**- ఆర్టీసీ బస్సుల్లో ఒక్కరోజే *63.86* లక్షల మంది రాకపోకలు**

**- మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకున్న *41.74* లక్షల మహిళామణులు**

**- ఒక్కరోజే మహిళలకు *17* కోట్ల ఆదా**

**- ఆర్టీసి డ్రైవర్లకు ,కండక్టర్లకు ఇతర సిబ్బందికి ,ఉన్నతాధికారులకు అభినందనలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్: రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) రికార్డు స్థాయిలో 63.86 లక్షల మందిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసిందని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కరోజులో 41.74 లక్షల మంది మహిళలు వినియోగించారని వెల్లడించారు. 21.12 లక్షల మంది నగదు చెల్లించి బస్సుల్లో ప్రయాణం చేశారని పేర్కొన్నారు. రాఖీ పర్వదినం రోజున రికార్డు స్థాయిలో 32 కోట్ల రాబడి ఆర్టీసీకి వచ్చిందన్నారు. అందులో మహాలక్ష్మి పథకం ద్వారా రూ.17 కోట్లు, నగదు చెల్లింపు టికెట్ల ద్వారా 15 కోట్ల వరకు వచ్చిందని తెలిపారు. ఆర్టీసీ చరిత్రలో ఒక్కరోజులో ఇంత మొత్తంలో ఆదాయం ఎప్పుడు రాలేదన్నారు. భారీ వర్షంలోనూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ సిబ్బందిని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఆర్టీసి తన మొత్తం సామర్థ్యాన్ని ఉపయోగించుకుందని, ఉద్యోగులు రాత్రి ,పగలు నిరంతరం శ్రమించారని వారి సేవలను కొనియాడారు. క్షేత్రస్థాయి సిబ్బందితో ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని రద్దీ ఉన్న రూట్లలో బస్సులు అదనంగా నడిపించి ప్రయాణికులను తరలించడంలో విజయవంతం అయ్యారన్నారు.రాఖీ పండగ ఉన్నప్పటికీ సిబ్బందికి నిరంతరం శ్రమించారని ,ఆర్టీసి డ్రైవర్లు , కండక్టర్లకు కూడా ఫీల్డ్ లోనే బస్సుల్లో వారి సోదరీమణులు రాఖీలు కట్టారని వారందరికీ అభినందనలు తెలిపారు.

# తెల్లవారుజామున పిడుగులు ఉలిక్కిపడిన జనాలు

హైదరాబాద్, ఆగస్టు 20: రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాలు జనాలను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. బయటకు వెళ్లేందుకు కాస్త గ్యాప్ ఇస్తూనే కాసేపటికే కుంభవృష్టి కుమ్మేస్తోంది. రాత్రి వరకు కురిసిన వర్షం ఒకలా ఉంటే వేకువ జామున కురిసిన వర్షం మాత్రం నగరవాసులకు కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. హైదరాబాద్‌లో వెదర్‌మ్యాన్ చెప్పినట్టు నగరవాసులు ఎప్పుడూ ఫేస్ చేయని డిఫరెంట్ సిచ్యుయేషన్ ఫేస్ చేశారు. మియాపూర్ మెట్రో డిపోకు దగ్గరగా ఉండే వాళ్లకు ఇది మరింత భయంకరంగా అనుభవమైన ఘటన. వేకువ జామున కురుస్తున్న వర్షానికి మంచి నిద్రలో ఉండగానే నెత్తిన బాంబుల వర్షం కురిసినట్టు వచ్చిన శబ్దాలు వచ్చాయి. ఉలిక్కిపడి లేచిన జనానికి ఏం జరిగిందో అర్థం కాలేదు. పడింది పిడుగని తెలుసు కానీ ఆ స్థాయి శబ్దం ఎప్పుడూ వినలేదని అంటున్నారు మియాపూర్ ప్రాంత వాసులు. అవును అదే విషయాన్ని వాతావరణ నిపుణులు కూడా నిర్ధారిస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనంత భారీ స్థాయిలో పిడుగులు పడ్డాయని చెబుతున్నారు. దీనికి సంబంధించిన సాక్ష్యాలను కూడా సోషల్ మిడియాలో పెడుతున్నారు. తెల్లవారుజామున 5.44 గంటల సమయంలో మెట్రో డిపోకు సమీపంలో 516ఐం సామర్థ్యంలో ధడేల్‌మని పిడుగు పడింది. ఇది నెవ్వర్ బిఫోర్ అంటున్నారు వాతావరణ శాఖ నిపుణులు. గతంలో చాలా సార్లు పిడుగు పడ్డాయని అయితే వాటి సామర్థ్యం మాత్రం 200 ఐం దాటలేదని చెబుతున్నారు. తొలిసారిగా ఈ స్థాయిలో పిడుగులు పడ్డాయని చెబుతున్నారు. మూడు ప్రాంతమంతాపిడుగులతో వేకువ జామున దద్దరిల్లిపోయింది. అయితే 516 ఐం సామర్థ్యంలో పడిన పిడుగు మాత్రం ఇళ్లను షేక్ చేసింది. కిటికీలు ఊగిపోయాయి. రోడ్లపై పార్క్ చేసిన కారు అలారమ్స్ మోతెక్కిపోయాయి. భూమి ఒక్కసారి కంపించిపోయింది. దీనిపై అధికారులు మాత్రం ఇంత వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సాంకేతికతను ఉపయోగించి వెదర్ రిపోర్టులు చెప్పే వాతావరణ నిపుణులు మాత్రమే ఈ విషాయన్ని ధ్రువీకరిస్తున్నారు. ఇదే ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.

# తాగుతున్నారు.... తిరుగుతున్నారు...

హైదరాబాద్: మూడు కమిషనరేట్ ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నా కొంతమంది డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనదారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావటం లేదు. ఏకంగా 3,000 మంది మద్యం సేవించి వాహనం నడుపుతూ రెండోసారి పోలీసులకు పట్టుబడ్డారు. గడిచిన రెండు సంవత్సరాల వ్యవధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వాహనదారుల గణాంకాలను ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. సుమారు 3000 మంది రెండవసారి మద్యం తాగి వాహనం నడిపి పోలీసులకు పట్టుబడ్డారు.వీరిలో తరచుగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. 2023 జనవరి నుండి ఇప్పటివరకు 1587 మంది మద్యం సేవించి వాహనం నడిపిన వారిని పోలీసులు పట్టుకున్నారు. వీరంతా రెండవసారి మద్యం సేవించి ఏదేచ్ఛగా వాహనం నడుపుతూ పోలీసులు తనిఖీల్లో పట్టుబడినట్లు తెలిపారు. హైదరాబాద్ తర్వాత రెండో స్థానంలో సైబరాబాద్ ఉంది. సైబరాబాద్ లో ఎక్కువగా పదేపదే మద్యం సేవించి వాహనం నడిపిన వారు 956 మందిగా చెబుతున్నారు. వీరంతా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలోనే పోలీసులకు పట్టుబడ్డారు.ట్రాఫిక్ పోలీసులు ప్రతి వీకెండ్ లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నారు. వాహనదారులకు ꞉ంఅ (బ్లడ్ ఆల్కహాల్ కౌంట్) పరీక్షలు నిర్వహిస్తున్నారు. వీరిలో కొంతమందికి ఫైన్లతో సరి పెడితే.. మరికొంతమందిని కోర్టులకు హాజరుపరుస్తున్నారు. వారిపై విచారణ జరిపిన న్యాయస్థానాలు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఎక్కువసార్లు పట్టుబడుతున్న వారికి జైలు శిక్ష?ను విధిస్తున్నాయి. కేవలం జూలై నెలలోనే 2,483 మంది వాహనదారులను పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుకున్నారు. 15 రోజుల వ్యవధిలోనే హైదరాబాద్ సిటీ కమిషనరేట్ పరిధిలో ఇంతమంది పట్టుబడటం సరికొత్త రికార్డుగా చెబుతున్నారు పోలీసులు. పదేపదే తాగి వాహనం నడిపి పోలీసులకు పట్టుబడితే ఫైన్ తో పాటు వారి డ్రైవింగ్ లైసెన్స్ సైతం రద్దు చేస్తున్నారు పోలీసు అధికారులు

# ఆ ఊరంతా సత్యహరిశ్చంద్రులే

కరీంనగర్, ఆగస్టు 20: అబద్ధం.. ఈ పదం అంటే ఒకప్పుడు కష్టంగా భావించే వారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అబద్ధమే అందరికీ అవసరం. తమ అవసరాలు తీరాలంటే.. అబద్ధం ఆడాల్సిందే. సందర్భాను సారమైనా.. వ్యక్తిగత అవసరాల కోసమైనా.. కుటుంబ అవసరాల కోసమైనా అబద్ధం ఆడాల్సిందే. అబద్ధం ఆడని రోజు అనేది ఈ రోజుల్లో లేదు. ప్రతి ఒక్కరూ.. ప్రతీరోజు అబద్ధం ఆడకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఆపదలో? ప్రాణాపాయం ఉన్నప్పుడు అబద్ధం ఆడడం తప్పు కాదని చట్టం కూడా చెబుతుంది. కానీ అబద్ధమే జీవితంగా బతకాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మారుతన్న కాలం.. మారుతున్న పరిస్థితులు.. మారుతున్న అవసరాలు.. కూడా మనల్ని అబద్ధం ఆడేలా చేస్తున్నాయి. కానీ ఈ రోజుల్లో కూడా అబద్ధం ఆడకుండా ఉంది ఆ గ్రామం.. నిజమే. ఒకరో ఇద్దరో అబద్ధాలు ఆడకపోవడం కాదు.. ఊరు ఊరంతా అబద్దాలు ఆడదు. అంతా సత్య హరిచంద్రులే. ఎవరూ ఆ ఊరిలో అబద్ధం ఆడరు. అందుకే ఆ ఊరి పేరే నిజాయితీ గూడెంగా మారింది. తెలంగాణ అంటేనే కలలకు ప్రసిద్ధి.. ఈ తెలంగాణను కుతుబ్‌షాహీల అజం జాహీలు, నిజాం ప్రభువులు కాకతీయులు పరిపాలించారు. వారి పలనలో ఎవరైతే సమాంతరాజులు ఉంటారో వారి పేర్ల మీదగా కొన్ని జిల్లాల పేర్లు గ్రామాల పేర్లు కూడా వెలిశాయి.. ఇందులోనే భాగంగా తెలంగాణ కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలంలోని నిజాయితీ గూడెం అనే గ్రామం ఉంది. ఊరుకు చుట్టుపక్కల పచ్చని పొలాలు,నాణ్యమైన రోడ్లు, తాగునీరు, సాగునీరు పుష్కలంగా ఉండడంతో భూమికి పచ్చని రంగు వేసినట్టు ఊరంతా పచ్చగా కళకళలాడుతుంది. ఈ గ్రామాన్ని అప్పుడు నిజాం ప్రభు పరిపాలించే వారు. ఈ ఊరు గ్రామస్తులు అందరూ అప్పుడు నిజాయితీగా ఉండేవారట. అందుకే ఈ గ్రామం పేరు నిజాయితీ గూడెం అని పేరు పెట్టారని గ్రామస్తులు అంటారు. ఈ ఊరి పొరుగు గ్రామాల పేర్లు కూడా ఖాదరగూడెం, వంకాయ గూడెం, అని పేర్లు ఉన్నాయి.ఈ గ్రామ ప్రజలు నాడు అబద్ధాలు ఆడకపోవడం ఒక విశేషం అయితే.. అప్పులు కట్టడంలోనూ నిజాయితీగానే ఉండేవారట. అలా కూడా ఈ ఊరికి నిజాయితీ గూడెం అని పేరు పెట్టారని స్థానికులు చెబుతారు. ఒక బ్రాహ్మణుడు చెప్పిన కథ ప్రకారం ఒక మహిళ స్నానం చేసేందుకు వెళ్లినప్పుడు ఆమె పుస్తెల తాడు తీసి ఒక మేకుకు తగిలించి వెళ్లి వచ్చేలోపు ఆ పుస్తెలతాడు మొత్తం చెదలు పట్టిపోయిందట అలా ఊరికి అప్పటి నుంచి ఊరికి ఎలాంటి అంటువ్యాధులు రావు. అలాగే ఊళ్లో రాళ్ల వర్షం కూడా పడదని శాస్త్రాలు చెప్పాయిని గ్రామ కుల పెద్ద చెబుతున్నారు.. ఇలా గ్రామానికి అన్ని రకాలుగా మేలు జరగడంతో నిజాయితీ గూడెంగా పెరుగంచింది.ఇక ఈ గ్రామంలో ఎవరి పని వారు చేసుకుంటారు. ఇప్పటికీ గ్రామంలో చాలా మంది నిజాయితీగా పని చేసుకుంటూ పోతారట. ఇప్పటి తరం వాళ్లు కూడా మద్యం మత్తు కూడా చాలా దూరంగా ఉంటారు. ఎవరో కొందరు మాత్రమే మద్యం తీసుకుంటారు తప్ప చాలామంది మద్యానికి దూరంగా ఉంటున్నారు.. అలాగే ఊరుకు చుట్టుపక్కల పచ్చని పొలాలు, నాణ్యమైన రోడ్లు, తాగునీరు, సాగునీరు పుష్కలంగా ఉండడంతో భూమికి పచ్చని రంగు వేసినట్టు ఊరంతా పచ్చగా కళకళలాడుతుంది.. ఊరిలో కూడా చాలామంది ఎక్కువ చదువుకున్న వాళ్లే ఉండడం విశేషం.. అలాగే ఇంకా కొంతమంది వ్యవసాయం ఇతర పనులు చేసుకుంటూ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు.

# 12 ఏళ్లు ... 550 కిలోలు తగ్గాడు

దుబాయ్, ఆగస్టు 20: ఉండాల్సిన దానికంటే అధికంగా ఉంటే అది ఏదైనా ప్రమాదమే. అందుకే ఏదైనా మితంగా ఉండాలని పెద్దలంటుంటారు. అయితే ఇతడి విషయంలో ఆ పదం తప్పిపోయింది. ఫలితంగా ప్రపంచంలోనే అత్యంత బరువైన వ్యక్తిగా అతడు పేరు పొందాల్సి వచ్చింది. ఏకంగా 610 కిలోల భారీ శరీరంతో ప్రపంచంలోనే అత్యంత బరువు ఉన్న వ్యక్తిగా అతడు రికార్డ్ సృష్టించాడు. అంతటి బరువు ఉండడంతో ఆరోగ్యం అత్యంత విషమంగా ఉండేది. మూడు సంవత్సరాలు పాటు అతడు మంచానికే పరిమితం అయ్యాడు. విపరీత మైన బరువు వల్ల కనీసం తన వ్యక్తిగత పనులు కూడా చేసుకోలేకపోయే వాడు. ప్రతి చిన్న పనికి కూడా కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల మీద ఆధారపడేవాడు. అయితే అతని దుస్థితిపై మీడియాలో విపరీతమైన కథనాలు ప్రసారమయ్యాయి. ఆ విషయం సౌదీ అరేబియా రాజు అబ్దుల్లా చెవికి చేరింది. దీంతో ఆయన రంగంలోకి దిగాడు.అలా 610 కిలోల బరువు ఉన్న వ్యక్తి పేరు ఖలీద్ బిన్ మొహ్సెన్ షరీ. అతడి పరిస్థితి తెలుసుకున్న సౌదీ అరేబియా రాజు 30 మంది ప్రఖ్యాతమైన వైద్య నిపుణుల బృందాన్ని అతని వద్దకు పంపించాడు. ఏకంగా రాజు పంపించడంతో వారు యుద్ధ ప్రాతిపదికన చికిత్స మొదలుపెట్టారు. అతడిని ప్రత్యేకమైన మంచం మీద పడుకోబెట్టారు. లిఫ్ట్ ద్వారా రియాజ్ ప్రాంతంలోని కింగ్ ఫహద్ మెడికల్ సిటీకి తరలించారు . అక్కడ అతడికి గ్యాస్ట్రిక్ బైపాస్ సర్జరీ చేయించారు. చాలాకాలం పాటు అదరికి ప్రత్యేకమైన ఆహారం అందించారు. వ్యాయా మం చేయించారు. విస్తృతంగా చికిత్స అందించారు.. ఫలితంగా మొదటి ఆరు నెలల్లో ఖలీద్ 305 కిలోల బరువు తగ్గాడు. తర్వాత అతడు ఆరోగ్యం మరింత మెరుగెందుకు వైద్యులు ఫిజియోథెరపీ చేయించారు. అలా దాదాపు 12 సంవత్సరాల తర్వాత అంటే 2023 చివరి నాటికి అతడు 63.5 కిలోల బరువుకు చేరుకున్నాడు. ఏకంగా 546.5 కిలోల బరువు తగ్గాడు. బరువు తగ్గిన తర్వాత ఇన్ని రోజులపాటు అదనంగా పెరిగిన అతడి చర్మాన్ని తొలగించేందుకు వైద్యులు అనేక రకాల శస్త్ర చికిత్సలు చేశారు. ప్రస్తుతం అతడు ఫిట్ గా ఉన్నాడు. బరువు తగ్గడంతో అతడు నవ్వుతూ కనిపిస్తున్నాడు. దీంతో అతనికి వైద్యులు స్మైలింగ్ పర్సన్ అనే బిరుదు ఇచ్చారు.అధికంగా బరువు ఉన్నప్పుడు ఖలీద్ తీవ్రంగా ఇబ్బంది పడేవాడు. శ్వాస తీసుకోవడం కూడా అతనికి కష్టం అయ్యేది. తినడానికి కూడా ఇబ్బంది పడేవాడు.

మంచంలో పడుకుని ఉండటం వల్ల అతని వీపు భాగానికి గాయాలయ్యాయి. దీనికి తోడు చర్మం విపరీతంగా పెరగడంతో.. అనేక వ్యాధులతో సతమతమయ్యేవాడు. ఒకానొక దశలో చనిపోతే బాగుండు అనే నిర్ణయానికి వచ్చాడు. సౌదీ రాజు అతనిపై ప్రత్యేకంగా దృష్టి సారించి.. చికిత్స అందేలా కృషి చేశారు. వాస్తవానికి ప్రపంచంలో ఈ స్థాయిలో బరువు తగ్గిన వ్యక్తి మరొకరు లేరు. బరువు తగ్గడం కోసం వైద్యులు చెప్పిన నిబంధనలను ఖలీద్ తూచా తప్పకుండా పాటించాడు. ప్రత్యేకమైన ఆహారం తీసుకున్నాడు. దాదాపు 11 సంవత్సరాల వరకు అతడి ఆహారంలో ఉప్పు, కారం, ఇతర దినుసులు ఉండేవి కావు. దుంపలు, కార్బోహైడ్రేట్లు ఇచ్చేవారు కాదు. కేవలం ప్రోటీన్ ఆహారం మాత్రమే.. అది కూడా మోతాదులోనే ఇచ్చేవారు. ఫిజియోథెరపీ కూడా అతడు బరువు తగ్గడానికి ఉపకరించింది.. బరువు తగ్గిన తర్వాత ఖలీద్ అత్యంత సంతోషంగా కనిపిస్తున్నాడు.. ప్రపంచాన్ని జయించినంత ఆనందం కలుగుతోందని పేర్కొంటున్నాడు. బరువు తగ్గిన తర్వాత అతని ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వ్యాప్తిలో ఉన్నాయి.

# కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి

**రూ. 12.15 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి**

భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారిని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శుంచుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తరువాత రూ.12.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు మంత్రి జూపల్లి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భక్తుల పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతున్న కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భక్తుల సౌకర్యాలను మెరుగుపరుస్తామని అన్నారు. పర్యాటక శాఖ ఆద్వర్యంలో భక్తుల కోసం వసతి సదుపాయాలు కల్పిస్తామని, దీనికి సంబంధంచిన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, ఎంపీ కడియం కావ్య, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దసరా తర్వాతే విస్తరణ...?

హైదరాబాద్, ఆగస్టు 20: మంత్రి, పీసీసీ చీఫ్ పదవులపై ఆశలు పెట్టుకున్న నేతలు మరికొన్నాళ్లు వేచిచూడక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. కాంగ్రెస్ మార్క్ రాజకీయంతో పదవుల భర్తీ ప్రక్రియ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఒక్క అడుగూ ముందుకు పడలేదని సమాచారం. రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ చీఫ్ నియామకంపై కొంత కాలంగా కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తున్నా పార్టీలో ఏకాభిప్రాయం కుదరక మళ్లీ మళ్లీ వాయిదా పడుతోంది. ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ సారి ఎలాగైనా అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ తేవాలని ప్రయత్నిస్తున్నా, సీనియర్ల మోకాలడ్డుతో మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ లభించలేదని తెలుస్తోంది. ప్రస్తుతం పీసీసీ చీఫ్‌తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు. జూన్ 27తో పీసీసీ చీఫ్ పదవీకాలం ముగియడంతో కొత్త వారిని నియమించాలని భావించింది కాంగ్రెస్ అధిష్టానం. రకరకాల సమీకరణలపై సీనియర్లతో చర్చించింది.ఐతే ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వస్తోంది. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు పలువురు నేతలతో అధిష్టానం రెండుసార్లు చర్చించింది. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ పేర్లు పరిశీలనకు వచ్చినా, ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మరోసారి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఎంపీగా బలరాం నాయక్, ఎమ్మెల్సీగా మహేశ్ కుమార్ గౌడ్ ఉండటంతో మధుయాష్కీ వైపే కొంత మొగ్గు ఉన్నప్పటికీ లైన్ మాత్రం క్లియర్ అవ్వడం లేదంటున్నారు.ఇక మంత్రివర్గ విస్తరణలో తమ అనుచరులకు పదవులు ఇప్పించుకోవాలని సీనియర్లు ప్రయత్నస్తుండటంతో ఆ ప్రక్రియ ముందుకు కదలడం లేదు. ఇటు మంత్రివర్గం, అటు పీసీసీ చీఫ్ నియామకంలో ఒకదానికొకటి లింకు పెట్టడంతో పదవుల భర్తీ నాన్‌స్టాప్ సీరియల్‌గా మారిపోయింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉండగా, దాదాపు 12 మంది పోటీ పడుతున్నారు. మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని జిల్లాలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్‌సాగర్ రావు, వివేక్ పోటీ పడుతున్నారు.వీరిలో ప్రేమ్‌సాగర్‌రావు పేరును డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బలంగా సమర్థిస్తుంటే? వివేక్ వైపు సీయం రేవంత్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అటు వివేక్ సోదరుడు మాజీ మంత్రి వినోద్ కూడా తనవంతు ప్రయత్నాలు తాను చేసుకుంటున్నారు. దీంతో ఆ జిల్లాలో ఎవరికి చోటు ఇవ్వాలనేది తేల్చుకోలేక పోతున్నారంటున్నారు. అదేవిధంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్‌రెడ్డి, మదన్మోహనరావు మధ్య పోటీ కనిపిస్తోంది. ఇద్దరూ ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారంటున్నారు. సుదర్శన్ రెడ్డి వైపు రేవంత్ మొగ్గు చూపుతుంటే?ఇతర సీనియర్ల సహకారం, ఢీల్లీ లాబీయింగ్ చేస్తున్నారట మదన్ మోహన్.ఇక రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌డ్డి పోటీ పడుతుంటే? హైదరాబాద్ కోటాపై దానం నాగేందర్ ఆశలు పెట్టుకున్నారు. ఇక మంత్రివర్గంలో బెర్తు కోసం తనకు హామీ ఇచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతుండగా, అదే జిల్లా నుంచి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎస్టీ సామాజిక వర్గం నుంచి బాలు నాయక్ తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.మున్నూరు కాపు వర్గం నుంచి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ? ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి శ్రీహరి ముదిరాజ్ మంత్రి పదవి ఆశిస్తున్నారు. బీసీ రజక కోటాలో రేవంత్ కు సన్నిహితుడైన వీర్లపల్లి శంకర్ తన పేరును పరిశీలించాలని కోరుతున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో బి.ఆర్.ఎస్ ను ఎదుర్కొవాలంటే తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని మైనంపల్లి రోహిత్ కోరుతుండగా?. అక్కడ హరీశ్, రఘునందన్ లాంటి వారికి చెక్ పెట్టేందుకు రోహిత్ సరైనోడేనని భావనలో సీఎం ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది.సీఎం రేవంత్ రెడ్డి ఈసారి మంత్రివర్గంలో తనకు అనుకూలమైన వ్యక్తులను తీసుకునేందుకు ప్రయత్నిస్తుంటే.. చాపకింద నీరులా సీనియర్ నేతలు తమ సన్నిహితులకు బెర్త్ కోసం పట్టుబడుతున్నారని చెబుతున్నారు. దీంతో మంత్రివర్గం విషయంలో లెక్కలు ఏమాత్రం సరితూగడం లేదని సమాచారం. మంత్రివర్గ లెక్కలు కుదిరితే.. పీసీసీ అంశాన్ని తేల్చవచ్చని భావిస్తోన్న అధిష్ఠానం రెండింటినీ వాయిదా వేసినట్లు చెబుతున్నారు. దీంతో ముచ్చటగా మూడోసారి కూడా పీసీసీ, మంత్రివర్గ విస్తరణ అంశం వాయిదా పడినట్లేనంటున్నారు. ఇక రాష్ట్రంలో అగ్రనేతలు పర్యటన ఉన్నందున ఈ నెలలో పదవుల భర్తీ ఉండదని, రాజ్యసభ ఎన్నికల తర్వాత సెప్టెంబర్లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. ఏదేమైనా సీనియర్ల పంచాయతీ మరోసారి ఆశావహుల ఆశలపై నీళ్లు చల్లేసింది

# చెరువులుగా మారిన కాలనీలు

హైదరాబాద్, ఆగస్టు20: హైదరాబాద్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. నాలాలు పొంగి... మహానగరంలోని రోడ్లను చెరువులుగా మార్చాయి. నాలుగు రోజుల నుంచి వర్షాలు బాగానే పడుతున్నాయి. మొన్న (ఆదివారం) రాత్రి కుండపోత కురిసింది... సోమవారం ఉదయానికి వర్షం తగ్గినట్టే తగ్గి... భారీ దంచికొట్టింది. దాదాపు రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి... హైదరాబాద్ అల్లకల్లోలమైంది. ప్రధాన మార్గాలన్నీ... వరద నీటితో నిండిపోయాయి. దీంతో... వాహనదారులకు పట్టపగలే చుక్కలు కనిపించాయి.భారీ వర్షానికి ఎల్బీ స్టేడియం ప్రహరీ గోడ కుప్పకూలింది. ఈ దెబ్బకు పార్కింగ్ చేసిన వాహనాలు శిథిలాల్లో కూరుకుపోయాయి. వెంటనే స్పాట్‌కు చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. షేక్‌పేట్ మార్గం... ప్రయాణికులకు నరకప్రాయంగా మారింది. షేక్‌పేట్ ఫ్లైఓవర్ కింద.. ఇరువైపులా వరద నీరు చేరడంతో.. ఆ మార్గాలు మూసేశారు. వేరే దారి లేక.. ఫ్లైఓవర్‌పై నుంచి వెళ్లిన వాహనదారులు.. కొన్ని గంటలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాయి. దాదాపు మూడు గంటలపాటు ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్ జామ్ అయ్యింది. బైక్‌లు, కార్లు.. వరద నీటిలో కొట్టుకుపోయాయి. షేక్‌పేట్‌లో మాత్రమే కాదు.. హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో దాదాపుగా ఇదే పరిస్థితి కనిపించింది. యూసుఫ్‌గూడను కూడా వర్షపు నీరు ముంచెత్తింది. ఇవాళ కూడా అదే పరిస్థితి కనిపిస్తోంది. హైదరాబాద్ వాసులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో ఇంకా వర్షపు నీరు నిలిచి ఉంది. దీంతో... ట్రాఫిక్ పోలీసులు... ప్రజలను అలర్ట్ చేస్తున్నారు. ప్రత్నామ్యాయ మార్గాలు చూసుకోవాలని సూచిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఔఓఆ సమీపంలో వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది. అటువైపు వెళ్లే వారు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించేందుకు ఆసిఫనగర్ పోలీసులు, ఆఖీఈ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. గచ్చిబౌలి మార్గంలో కూడా ట్రాఫిక్ నెమ్మదిగానే కదులుతోంది. చాంద్రాయణగుట్ట నుండి అరమ్‌ఘర్ ఎయిర్‌పోర్ట్రోడ్డు వరకు ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఇక... లింగంపల్లి సర్కిల్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ ఉంది. అక్కడ ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయి... దీంతో రోడ్లకు గుంతలు పడ్డాయి. వర్షాలకు... గుంతలు నీటితో నిండిపోవడంతో... ట్రాఫిక్ మరీ నెమ్మదిగా కదులుతోంది. ఇక... బండ్లగూడ నుంచి ముషీరాబాద్ వరకు కూడా రోడ్లపై వర్షపు నీరు నిలిచి ఉంది. రెస్టారెంట్లలోకి నీరు వర్షాపు నీరు చేరింది. దీంతో... నీటి తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇలా.. చాలా మార్గాల్లో వర్షపు నీరు నిలిచి ఉండటంతో... ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. లంగర్‌హౌస్ ప్రాంతాల్లో రోడ్డు 90 శాతంలో నిండిపోయింది. ఈ పరిస్థితి... ఎప్పుడూ చూడలేదని అక్కడి స్థానికులు చెప్తున్నారు. ఈ పరిస్థితుల్లో.. వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి. భారీ వర్షాల కారణంగా రోడ్లు జారుడుగా ఉండవచ్చని, నీరు నిలవడం వల్ల ట్రాఫిక్ రద్దీ ఏర్పడవచ్చని పోలీసులు చెప్తున్నారు. ప్రయాణికులు తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి... రోజు కంటే ముందే బయలుదేరాలని సూచిస్తున్నారు. ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఉఊఓఅ పరిధిలో స్కూళ్లకు సెలవులు ఇచ్చారు. అయితే.. కాలేజీ, ఆఫీసులకు మాత్రం సెలవు లేదు. కాలేజీలు, ఆఫీసులకు వెళ్లే వారు.. అప్రమత్తంగా ఉండాలి. వీలైనంత వరకు బయటకు రావొద్దని సూచిస్తున్నారు. వర్షం కారణంగా... ఆఫీసులకు వెళ్లాల్సిన వారు... బయటకు రాకుండా ఉండటం జరగదు. కనుక... జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వాహనాలను వేగంగా నడపకూడదు. నీరు నిలిచిన ప్రాంతాల నుంచి కాకుండా... వేరే మార్గాలను చూసుకుంటే బెటర్. కొత్త పాటి నీరు నిలిచిఉన్న ప్రాంతాల వైపు వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే... రోడ్లపై గుంతలు ఉండొచ్చు. నీటితో నిండిపోవడం వల్ల గుంతలు కనిపించవు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. సో... చాలా జాగ్రత్తగా వెళ్లాల్సిన అవసరం ఉంది. కరెంట్ స్తంభాలకు దగ్గరగా వెళ్లడం కూడా మంచిది కాదు. మధ్యాహ్నం తర్వాత మళ్లీ వర్షం పడే అవకాశం ఉండటంతో.. జాగ్రత్తలు తీసుకోవాలి ఉందని అధికారులు కూడా సూచిస్తున్నారు.

హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన...

హైదరాబాద్‌తోపాటు తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. తెలంగాణకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఇవాళ కూడా... తెలంగాణ వ్యాప్తంగా కుండపోతు వర్షం కురుస్తుందని హెచ్చరించింది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్‌లు ఎక్కువయ్యే అవకాశాలు ఉన్నాయని... వరద నీరు వచ్చే ప్రాంతాల్లో వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా ఉండాలని.. ప్రవాహాన్ని దృష్టిలో పెట్టుకుని నెమ్మదిగా వెళ్లాలని సూచిస్తున్నారు.

# సెప్టెంబర్ 5-6 తేదీల్లో ఏఐ గ్లోబల్ సమ్మిట్

హైదరాబాద్, ఆగస్టు 20, : ఐటీ రంగంలోనే విప్లవాత్మక మార్పులకు కేంద్రంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉంది. ఈ వాతావరణంలో హైదరాబాద్ నగరం ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మారనుందా? అంటే అవునంటోంది తెలంగాణ సర్కారు. కృత్రిమ మేధస్సులో హైదరాబాద్ సాధిస్తున్న ప్రగతి చూస్తుంటే త్వరలోనే ఈ ప్రయత్నాలు ఫలిస్తాయనే సూచనలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏఐ వినియోగం గణనీయంగా పెరుగుతుండటంతో దాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. దీని దిశగా ఇప్పటికే ప్రయత్నాలు మొదలుపెట్టగా? సెప్టెంబర్ 5-6 తేదీల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ కార్యక్రమం ఏఐ గ్లోబల్ సమ్మిట్‌ను భాగ్యనగరంలో నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రచార కార్యక్రమాన్ని, వెబ్‌సైట్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ ఏఐ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా, యోట్టా, ఎన్‌విడియా వంటి టెక్నాలజీ కంపెనీలు భాగస్వాములుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. వీటితో పాటు ఇండస్ట్రీ పార్ట్‌నర్స్ హైసీయా, సీఐఐ, వరల్డ్ ఎకనామిక్ ఫోరం, నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా నాస్కామ్‌లు ఉన్నాయి. ఇక, హెచ్ఐసీసీ వేదికగా రెండు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్‌పై దేశ, విదేశాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది తెలంగాణ సర్కారు. ఇప్పటికే సదస్సులో ప్రధానంగా చర్చించాల్సిన అంశాలను ఎంపిక చేసి, వాటిపై విస్తృత అనుభవం ఉన్న నిపుణులతో కీలక ప్రసంగాలు చేసేలా.. షెడ్యూళ్లను నిర్ణయించారు. ఏఐ ఫర్ సోషల్ చేంజ్, సేఫ్ ఏఐ, పుషింగ్ బౌండరీస్ ఆఫ్ ఇన్నోవేషన్, పారడిజిమ్ షిఫ్ట్ ఇన్ ఇండస్ట్రీ తదితర అంశాలపై నిపుణులు ఇక్కడ చర్చించనున్నారు.ఇటీవల, గ్లోబల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ సమ్మిట్ లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి? తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నగరాన్ని ఏఐ సిటీగా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. సాంకేతిక ఆవిష్కరణలతో తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ముందంజలో ఉంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. 'మేకింగ్ ఏఐ వర్క్ ఎవ్రీ వన్' అనే కాన్సెప్ట్‌తో గ్లోబల్ ఏఐ సమ్మిత్ ఉంటుందని తెలిపారు. అయితే, సమాజానికి ఏఐ ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో, ఎలా సాధికారత కల్పిస్తుందో అన్వేషించటమే లక్ష్యంగా ఈ సదస్సు జరుగుతుంది. ఏఐ పరిజ్ఞానంతో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి? ప్రపంచం ఎదుట ఉన్న సవాళ్లను పరిష్కరించడానికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకు వీలుగా ఏఐ సామర్థ్యాలను అన్వేషించేందుకు ఈ సమ్మిట్ కీలక వేదికగా మారనున్నట్లు తెలుస్తోంది.హైదరాబాద్ నగరాన్ని ఏఐ రాజధానిగా మార్చడానికి కావాల్సిన అన్ని వనరులను సమకూరుస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. తెలంగాణకు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియా పర్యటన సాగిందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. పలు కంపెనీలతో పెట్టుబడుల ఒప్పందాలు చేసుకున్నామని చెప్పారు. మొత్తం 19 కంపెనీలతో ఓూజలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. ఈ పర్యటనలో రాష్ట్రానికి 31 వేల 500 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చినట్లు మంత్రి స్పష్టం చేశారు.ఇక, ఏఐ ప్రాధాన్యతను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి 200 ఎకరాల స్థలంలో 'ఏఐ సిటీ' నిర్మాణాన్ని చేపడుతున్నారు. 2030 సంవత్సరానికల్లా ఐటీ ఉత్పత్తుల ఎగుమతుల్లో తెలంగాణను అగ్రస్థానంలో నిలపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇప్పటికే పలుమార్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ మహానగరంలో ఏర్పాటు చేస్తున్న ఏఐ సిటీ రూపకల్పనపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఇక, టెక్నాలజీ విద్యాసంస్థలు కూడా దీని దిశగా కోర్సులు రూపొందించాలనీ? విద్యార్థులను ఏఐ టెక్నాలజీ దిశగా ప్రోత్సహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల వెల్లడించారు. హైదరాబాద్ నగరాన్ని ఏఐ రాజధానిగా మార్చడం కోసం మేధావులు సూచనల మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ రంగంలో తెలంగాణ భవిష్యత్తు, కొత్త ప్రాజెక్టులకు నాంది పలికే అవకాశం ఉందని నిపుణులు కూడా ఒప్పుకుంటున్నారు. కాగా, ప్రభుత్వ పరిపాలన, పారిశ్రామిక రంగాల్లో కృత్రిమ మేధ వినియోగానికి అనుసరించాల్సిన విధానాలపై కూడా తెలంగాణ సర్కారు రోడ్ మ్యాప్ రూపొందిస్తోంది. అలాగే, హైదరాబాద్‌లో ఏఐ అభివృద్ధి కోసం, పెట్టుబడుల సాధనకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని ఇప్పటికే సర్కారు పిలుపునిచ్చింది. ఇటీవల అమెరికా పర్యటనల్లో దీనికి సంబంధించి పలువురు ఎన్నారైలతో సీఎం ప్రత్యేకంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇలా వచ్చే ప్రవాస భారతీయులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం?ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందనే సందేశాన్ని సీఎం ఇచ్చినట్లు తెలుస్తోంది.

# కవిత కేసు మళ్లీ వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 20: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలుకు మరికొంత సమయం కోరిన ఈడీపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కవిత బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా, సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది.

ఈడీ మరికొంత సమయం కోరడంతో న్యాయస్థానం విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది.ఈ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో ఈడీ కౌంటర్ దాఖలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. కవితను అకారణంగా ఐదు నెలలుగా జైల్లోనే ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా పడిన నేపథ్యంలో ఆ రోజున కవితకు తప్పకుండా బెయిల్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా, కవిత బెయిల్ పిటిషన్‌పై శుక్రవారంలోగా కౌంటర్ దాఖలు చేయలని ఈడీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, ఈడీ, సీబీఐ కౌంటర్లపై రీజాయిండర్ వేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తరఫు న్యాయవాదులు వెల్లడించారు.



## బైక్ తో సహా కొట్టుకుపొయిన వ్యక్తి

హైదరాబాద్, ఆగస్టు 20: హైదరాబాద్ మహానగరంలో భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఈ తెల్లారు జామున నగర వ్యాప్తంగా వర్షం దంచికొట్టింది. రికార్డ్ స్థాయి వర్షపాతం నమోదు కావడంతో ప్రధాన రహదార్లపైకి భారీగా వరదనీరు వచ్చి చేరింది. దీంతో ఎక్కడికక్కడ రాకపోకలు స్తంభించాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. నాలాలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాలకు ఓ వ్యక్తి మృతిచెందారు. పార్సీ గుట్ట నుంచి వరదనీటిలో రోడ్డుపైకి మృతదేహం కొట్టుకొచ్చింది. మృతుడిని రాంనగర్‌కు చెందిన అనిల్‌గా గుర్తించారు.ఇక ఇందిరానగర్‌లోని రోడ్డులో ఓ వ్యక్తి బైక్‌తో సహా కొట్టుకుపోయాడు. గ్రీన్ బావర్చి హోటల్ సమీపంలో టూవీలర్ అదుపుతప్పడంతో ఓ వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. అతన్ని గమనించిన స్థానికులు అప్రమతమై, అతన్ని కాపాడారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. భారీగా కురిసిన వర్షానికి హైటెక్ సిటీ ప్రాంతం కిక్కిరిసిపోయింది. ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు తెలంగాణ అంతటా ఇంకో నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. జనగామ, గద్వాల, మహబూబ్ నగర్, మెదక్, నల్గొండ, నాగర్‌కర్నూల్, నారాయణపేట్, సిద్ధిపేట, వనపర్తికి ఐఎండీ వర్ష సూచన జారీ చేసింది. రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, భువనగిరిలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షాలు పడతాయని హెచ్చరించింది. ఖమ్మం, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేసింది

## పలు ప్రాంతాలు జలమయం స్కూళ్లకు సెలవు

హైదరాబాద్: మూసారాంబాగ్ అలీ కేఫ్ చౌరస్తా వద్ద హుస్సేన్ సాగర్ వరద నీటి ప్రాంతాల వరద నీటి పరిస్థితిని అంచనా వేస్తూ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ మీడియాతో మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం బయటకు వస్తున్న ప్రజలను అప్రమత్తం చేస్తూ మాట్లాడారు. ఎలాంటి సమస్య ఉన్న ఎలాంటి ఇబ్బందులు ఉన్న వర్షం వల్ల అనవసరంగా బయటికి రావద్దని హెచ్చరించారు. రానున్న రెండు రోజుల్లో సైతం మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందులో ప్రజల అప్రమత్తంగా ఉండాలని అయన సూచించారు. మరోవైపు, ఉప్పల్, రామంతాపూర్, చిలకానగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, మేడిపల్లి, పోచారం, ఘట్ కేసర్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం ధాటికి రోడ్లు జలమయం అయ్యాయి. ఉదయమే స్కూళ్ళు , కాలేజీలు , వ్యాపారం , ఉద్యోగం నిమిత్తం వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని మల్లికార్జున్ నగర్ రోడ్లులో మోకాళ్ళ లోతు చేరిన వర్షపు నీటితో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఎల్బీనగర్ లోని చింతలకుంట జాతీయ రహదారి మరియు మన్సురాబాద్ నాగోల్ బండ్లగూడ రోడ్లో భారీగా వర్షం నీరు చేరింది అదేవిధంగా చైతన్యపురి పోలీస్ స్టేషన్ లోకి వరద నీరు చేరడంతో బకెట్లతో పోలీసులు ఎత్తిపోయడం జరిగింది, వర్ష ప్రభావం ఎక్కువ ఉండడంతో ఈరోజు స్కూలుకు సెలవు ప్రకటించినట్టు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## ప్రాంతీయ పార్టీలపై గులాబీ అధ్యయనం

హైదరాబాద్, ఆగస్టు 20: పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం డీఎంకే బాటలో నడవాలని బీఆర్ఎస్ నిర్ణయించినట్టు తెలుస్తోంది. కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ సీనియర్ నేతల బృందం.. వచ్చే నెలలో చెన్నై పర్యటించనుంది. బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే తమిళనాడు పర్యటన చేయాలని గులాబీ నేతలు నిర్ణయించారు. పార్టీని మరింత పటిష్ఠం చేయడం కోసం అనుసరించాల్సిన మార్గాలను అన్వేషిస్తోంది. దేశ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రాంతీయ పార్టీల పనితీరును పరిశీలిస్తోంది.దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న (డీఎంకే) ద్రవిడ మున్నేట్ర కజగం నిర్మాణం, పనితీరుపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. తమిళనాడుకు చెందిన డీఎంకే తరహాలోనే బీఆర్ఎస్ కూడా ఉద్యమ పార్టీ కావడంతో.. ఆ పార్టీపై అధ్యయనం చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన డీఎంకే.. ఎదురైన ఆటుపోట్లను ఎలా అధిగమించిందనే అంశాన్ని అధ్యయనం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోంది.దీనికోసం కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ సీనియర్ నేతల బృందం సెప్టెంబర్లో చెన్నైలో పర్యటించనుంది.తమిళనాడులో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు డీఎంకే సంస్థాగత నిర్మాణం తోపాటు.. ఇతర అంశాలను వారం రోజుల పాటు ఈ బృందం అధ్యయనం చేయనుంది. పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నేతృత్వంలో ఆంజనేయ గౌడ్, తుంగ బాలు వంటి యువ నేతలు చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం.. అన్నా అరివాలయంను సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే నెలలో జరగబోయే పర్యటనలో కేటీఆర్ సహా.. సీనియర్ నేతలు పాల్గొననున్నారు.అధికారం కోల్పోయిన తర్వాత.. ఓటమికి గల కారణాలపై ఇప్పటికే ఓ అంచనాకు వచ్చిన కేసీఆర్.. పొరపాట్లను సరిద్దుకునే ప్రయత్నం చేస్తున్నారు. అటు బీఆర్ఎస్ నేతలు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారు. కీలక నేతలు కేటీఆర్, హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల్లో తప్పులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా రైతు రుణ మాఫీపై బీఆర్ఎస్ గట్టిగా పోరాడుతోంది. రుణ మాఫీ కానీ రైతుల పక్షాన నిలుస్తోంది.బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు ఆ పార్టీకి మద్దతు ఇస్తున్నారు. కానీ.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని విధంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఫలితాలు వచ్చాయి.

దీంతో మళ్లీ ఆ జిల్లాలపై పట్టు సాధించేందుకు బీఆర్ఎస్ అడుగులు వేస్తోంది. ఆ జిల్లాల్లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు

# IPL ఒక్క సీజన్ వల్ల బీసీసీఐకి ఎన్ని వేల కోట్ల లాభమో తెలుసా? తెలిస్తే గుండె ఆగిపోవాల్సిందే



ప్రపంచంలోని రిచెస్ట్ స్పోర్ట్స్ లీగ్‌లో ఒకటిగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖూూ%) గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. ప్రపంచంలో క్రికెట్ ఆడే అన్ని దేశాలు ఐపీఎల్‌పై ఫోకస్ పెడతాయి.

లీగ్‌కు ఫ్యాన్స్ నుంచి రెస్పాన్స్ కూడా భారీగా ఉంటుంది. ఐపీఎల్ నిర్వహణతో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బీసీసీఐ ఆదాయం ఏటా పెరుగుతోంది. ముఖ్యంగా 2023 సీజన్ నుంచి బోర్డు భారీ లాభాలు అందుకుంది. ఏకంగా రూ.5,120 కోట్ల సర్‌ప్లస్ సాధించింది. ఇది అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 116% గ్రోత్ కావడం విశేషం.

దీంతో బీసీసీఐ మొత్తం ఆదాయం సంవత్సరానికి రూ.11,769 కోట్లకు పెరిగింది. ఎక్కువగా కొత్త మీడియా హక్కుల ఒప్పందాల కారణంగా రూ.8,744 కోట్లు వచ్చాయి. ఈ ఫైనాన్షియల్ సక్సెస్ కేవలం ఐపీఎల్‌కే పరిమితం కాదు. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (%భూూ%) మొదటి సీజన్ కూడా రూ.377 కోట్ల సర్‌ప్లస్‌ను అదించింది.

కొత్త మీడియా హక్కులతో భారీ ఆదాయం

2023-27 సైకిల్‌కి సంబంధించి కొత్త మీడియా హక్కులను విక్రయించడం వల్ల బీసీసీఐ ఆదాయం భారీగా పెరిగింది. 2021లో ఇచ్చిన ఈ హక్కులు ఐదేళ్ల కాలాన్ని కవర్ చేస్తాయి. వయాకామ్18 (%ఎఖుఎశీఎ%18)కి చెందిన జియోసినిమా(%జీఱశీజఱఅవమ్ఖ%) డిజిటల్ హక్కులను రూ.23,758 కోట్లకు దక్కించుకుంది. అదనంగా టాటా కార్పొరేషన్ ఐదేళ్లలో రూ.2,500 కోట్లకు ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్ హక్కులను పొందింది. అలానే బీసీసీఐ అసోసియేట్ స్పాన్సర్‌షిప్‌ల ద్వారా రూ.1,485 కోట్లు సంపాదించింది.

ఫ్రాంచైజీ ఫీజులు, స్పాన్సర్‌షిప్

ఫ్రాంచైజీ ఫీజులు 22% పెరిగి రూ.2,117 కోట్లకు చేరాయి. అంతకుముందు సంవత్సరంలో రూ.1,730 కోట్లుగా ఉన్నాయి. ఇదే సమయంలో స్పాన్సర్‌షిప్ ఆదాయం కూడా రూ.828 కోట్ల నుంచి రూ.847 కోట్లకు చేరుకుంది.

బీసీసీఐ సంపద

బీసీసీఐ, తమిళనాడు సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం, 1975 కింద రిజిస్టర్ అయింది. ఇది ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన, అత్యంత శక్తివంతమైన క్రికెట్ బోర్డుగా గుర్తింపు పొందింది. బోర్డు 2023 మార్చి 31 నాటికి మొత్తం రూ.16,493.2 కోట్ల సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లతో ఆర్థికంగా బలంగా ఉంది. అంతకు ముందు సంవత్సరంలో ఈ మొత్తం రూ.10,991.29 కోట్లు కావడం గమనార్హం. బోర్డ్ సెంట్రల్ పూల్ నుంచి ఐపీఎల్ ఫ్రాంచైజీలకు డిస్ట్రిబ్యూషన్‌ని కూడా పెంచింది. అంతకు ముందు సీజన్‌లో రూ.2,205 కోట్లు పంపిణీ చేయగా, 2023 సీజన్‌లో రూ.4,670 కోట్లకు పెంచింది.

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌తో పెరిగిన లాభాలు

%ఖీ%23లో బీసీసీఐ సర్‌ప్లస్ 38% పెరిగి రూ.3,727 కోట్లకు చేరుకుంది. బోర్డు ఆదాయం 50% పెరిగి రూ.6,558 కోట్లకు చేరుకోగా, వ్యయం 70% పెరిగి రూ.2,831 కోట్లకు చేరుకుంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఇంట్రడ్యూస్ చేయడంతో మరింత ఆదాయం లభించింది. %భూూ%కి రూ.259 కోట్ల వ్యయం కాగా, మీడియా హక్కులు, ఫ్రాంచైజీ ఫీజులు, స్పాన్సర్‌షిప్‌ల నుంచి రూ.636 కోట్లను ఆర్జించింది.

బీసీసీఐ ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌ను మరింత విస్తరించడానికి, సపోర్ట్ చేయడానికి ప్లాన్ చేస్తోంది. బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అజిమోన్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ, 'బీసీసీఐ తన ఆర్థిక శక్తిని గ్లోబల్ లీగ్స్, అట్టడుగు స్థాయి క్రికెట్ అభివృద్ధికి ఉపయోగించాలి.' అని చెప్పారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభలో మాట్లాడుతూ, 2023, 2024 ఆర్థిక సంవత్సరానికి గాను బీసీసీఐ ఏకంగా రూ.2038 కోట్ల జీఎస్టీ జమ చేసిందని చెప్పారు.

# జైలులోనే ఆసీస్ మాజీ క్రికెటర్.. బెయిల్ కోసం తీవ్ర ప్రయత్నాలు



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్, కామెంటేటర్ మైఖేల్ స్లేటర్(%వీఱఎష్ణువశ్రీ సాశ్రీఁవతీ%).. గృహ హింస కేసులో ప్రస్తుతం జైలు జీవితం అనుభవిస్తున్నాడు. అయితే రిహాబిలిటేషన్‌లో చేరేందుకు అతను తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీని కోసం స్లేటర్.. బెయిల్ కోసం శ్రమిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ టెస్టు క్రికెటర్ స్లేటర్.. ఓ మహిళపై అటాక్ చేసిన ఘటనలో జైలు పాలయ్యాడు. ఆమెకు వందల సంఖ్యలో అసభ్యకరమైన మెసేజ్‌లు చేసినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఏప్రిల్‌లో అతన్ని అరెస్టు చేశారు. అప్పటి నుంచి ఆ మాజీ క్రికెటర్ రిమాండ్‌లోనే ఉన్నారు. స్లేటర్ పెట్టుకున్న బెయిల్ అభ్యర్థనపై ఇవాళ కోర్టులో విచారణ జరిగింది. న్యూ సౌత్ వేల్స్‌లోని రెసిడెన్షియల్ రిహాబిలిటేషన్ క్లినిక్‌లో చేరనున్నట్లు ఆయన తరపు లీగల్ బృందం పేర్కొన్నది. ఒకవేళ బెయిల్ ఇస్తే తన క్లయింట్ పూర్తి స్థాయిలో పునరావాస కేంద్రానికి వెళ్తారని బారిస్టర్ గ్రెగ్ మెక్‌గ్యూర్ తెలిపారు. స్లేటర్ కేసులో 2025 వరకు క్రిమినల్ కోణంలో విచారణ ఉండకపోవచ్చు అని బ్రిస్బేన్ సుప్రీంకోర్టు తెలిపింది. దీంతో ఆయన ఎక్కువ కాలం జైలులో ఉండే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రిహాబిలిటేషన్ సెంటర్‌కు వెళ్లేందుకు స్లేటర్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

# బంగ్లాలో వరల్డ్‌కప్ కరెక్ట్ కాదు!-అలిస్సా హిలీ



సిడ్నీ: గత కొంతకాలంగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఆ దేశంలో టీ20 ప్రపంచకప్ నిర్వహించడం సరికాదని ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు సారథి అలిస్సా హిలీ భావిస్తోంది.

ప్రస్తుతం బంగ్లాలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం కంటే దృష్టిసారించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని తెలిపింది. 'క్రికెట్.కామ్.ఏయూ'తో హిలీ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉన్న పరిస్థితుల దృష్ట్యా అక్కడ ఆడటం సరికాదు. ఆ దేశంలో ప్రజలు సాయం కోసం అర్థిస్తున్న తరుణంలో వారి దగ్గరకు వెళ్లి ఉన్న వనరులనూ వాడుకోవడం సమంజసం కాదు. ప్రస్తుత పరిస్థితులలో అక్కడ క్రికెట్ టోర్నీ నిర్వహణ కంటే దృష్టి సారించాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. అయితే ఈ విషయంలో ఐసీసీదే తుది నిర్ణయం' అని తెలిపింది.

# త్వరలో యువరాజ్ సింగ్ బయోపిక్




ఒకే ఒక్క ఓవర్ లో ఆరు సిక్స్ లు కొట్టి ప్రత్యర్థులకు చుక్కలు చూపించిన క్రికెటర్ యువరాజ్ సింగ్.

అంతర్జాతీయ క్రికెట్ లోకి 2000 సంవత్సరంలో తెరంగ్రేటం చేసిన యువరాజ్ సింగ్ దాదాపు 17 ఏళ్ల పాటు భారత జట్టుకు సేవలందించాడు. భారత క్రికెట్ క్రీడాకారులపై ఇప్పటికే చాలా బయోపిక్స్ వచ్చాయి. త్వరలోనే యువరాజ్ సింగ్ బయోపిక్ తెరకెక్కనుంది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్ యువరాజ్ సింగ్ జీవితం మీద సినిమా తీయనున్నట్లు వెల్లడించారు.

# ఆల్‌రౌండర్లు కీలకం

## భారత్‌తో టెస్టు సిరీస్‌పై పాట్ కమిన్స్



సిడ్నీ (ఆస్ట్రేలియా) : ప్రపంచ క్రికెట్‌లో ఆస్ట్రేలియా మళ్లీ అగ్రస్థానంలోకి చేరుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. 2023 వన్డే వరల్డ్‌కప్, 2023 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ సహా 2021 టీ20 ప్రపంచకప్‌ను కంగారూలు కైవసం చేసుకున్నారు. టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్‌లో వరుసగా ఐసీసీ టైటిళ్లు సాధించిన ఆస్ట్రేలియా ఆధిపత్యం నిరూపించుకుంది. కానీ, గత పదేండ్లలో ఆస్ట్రేలియాకు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అందని ద్రాక్షగా మిగిలింది. 2014లో చివరగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని దక్కించుకున్న ఆస్ట్రేలియా.. ఆ తర్వాత ప్రతిష్టాత్మక టెస్టు సిరీస్‌పై పట్టు సాధించలేదు. ఇంగ్లాండ్‌తో యాషెస్ సిరీస్‌లోనూ పైచేయి సాధించినా.. భారత్‌ను టెస్టు ఫార్మాట్‌లో ఓడించటం కంగారూలకు కత్తి మీద సాముగా తయారైంది.

ఈ ఏడాది నవంబర్‌లో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆరంభం కానుంది. భారత్, ఆస్ట్రేలియా తొలిసారి టెస్టు సిరీస్‌లో ఐదు టెస్టుల్లో పోటీపడనున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా క్రికెటర్లు వరుసగా భారత్‌తో టెస్టు సిరీస్ సవాల్‌పై పెదవి విప్పుతున్నారు. గతంలో క్రికెటర్ల మధ్య సిరీస్ ముంగిట మాటల యుద్ధం కనిపించగా.. ఇప్పుడు భిన్నంగా ఆసక్తికర అభిప్రాయాలు, అంచనాలను పంచుకుంటున్నారు. ఈ జాబితాలోకి ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ సైతం చేరారు. సోమవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న పాట్ కమిన్స్ రానున్న బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్‌పై ఆసక్తికర అంశాలను వెల్లడించారు.

గ్రీన్, మార్ష్ అదనపు బలం! : 'జట్టులో ఆల్‌రౌండర్లు ఉండటం అతిపెద్ద అనుకూలత. నిజానికి ఆల్‌రౌండర్లను మేము అనుకున్న ప్రణాళికలకు అనుగుణంగా ఉపయోగించలేదు. గత రెండు టెస్టు సీజన్లలో మ్యాచులు కాస్త తేలిగ్గానే సాగాయి. కానీ ఈ వేసవి అందుకు భిన్నంగా ఉండబోతుంది. కామెరూన్ గ్రీన్, మిచెల్ మార్ష్ నుంచి మరింత ఎక్కువగా ఆశించనున్నాం. నిజానికి కామెరూన్ గ్రీన్, మిచెల్ మార్ష్ బ్యాటింగ్ నైపుణ్యంతోనే తుది జట్టులో నిలువగలరు. ఈ ఇద్దరు జట్టులో ఉండటం మాకు అదనపు బలం. కామెరూన్ గ్రీన్ కెరీర్‌ను బౌలర్‌గానే మొదలెట్టాడు. కానీ టెస్టుల్లో మెగా స్పెల్స్‌లో బౌలింగ్ చేయలేదు. ఈ సీజన్‌లో కామెరూన్ గ్రీన్‌పై కాస్త ఎక్కువ ఆధారపడనున్నాం. తుది జట్టులో టాప్-6 ఆటగాళ్లు బ్యాటింగ్ నైపుణ్యంతో చోటు సాధిస్తారు. ఇందులో ఎటువంటి అనుమానం లేదు. నాథన్ లయాన్ జట్టులో ఉండటం మా అదృష్టం. అతడు మెజార్టీ ఓవర్లు వేయగల సమర్థుడు. జట్టుకు ఐదో బౌలింగ్ ఆప్షన్ ఉండటం.. వ్యత్యాసం చూపిస్తుంది. కామెరూన్ గ్రీన్, మిచెల్ మార్ష్ రూపంలో మాకు ఆరు బౌలింగ్ ఆప్షన్లు ఉండనున్నాయి' అని పాట్ కమిన్స్ అన్నాడు.

గత సీజన్‌లో ఆస్ట్రేలియా ఆడిన టెస్టులు ఎక్కువగా నాలుగు రోజుల్లోపే ముగిశాయి. పేస్ ఆల్‌రౌండర్లు జట్టులో ఉండటంతో ప్రధాన పేసర్లపై పని భారం గణనీయంగా తగ్గింది. మిచెల్ స్టార్క్, జోశ్ హేజిల్‌వుడ్, పాట్ కమిన్స్‌లు ప్రతి టెస్టులోనూ ఆడగలిగారు. పాకిస్థాన్, న్యూజిలాండ్, వెస్టిండీస్‌లపై పేస్ ఆల్‌రౌండర్లను ప్రయోగించిన ఆస్ట్రేలియా.. ప్రధాన పేస్ దళం ఫిట్‌నెస్‌ను కాపాడుకుంది. భారత్‌తో టెస్టు సిరీస్‌లోనూ ఆస్ట్రేలియా ఇదే ఫార్ములా అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. కామెరూన్ గ్రీన్, మిచెల్ మార్ష్‌లు పేస్ బాధ్యతలు పంచుకుంటే.. ముగ్గురు ప్రధాన పేసర్లు స్టార్క్, హాజిల్‌వుడ్, కమిన్స్‌లు ఐదు టెస్టుల్లోనూ ఉత్సాహంగా బరిలోకి దిగేందుకు అవకాశం ఉంటుంది.

# అది మానని గాయం!

## - పారిస్ ఒలింపిక్స్‌పై వినేశ్ ఫోగట్



చండీగఢ్: పారిస్ ఒలింపిక్స్ నుంచి స్వదేశం చేరుకున్న వినేశ్ ఫోగట్ అభిమానుల అపూర్వ ఆదరణ, ప్రేమాభిమానులను చూరగొన్నది. మహిళల 50 కేజీల ఫ్రీ స్టయిల్ విభాగంలో ఫైనల్‌కు చేరుకున్న వినేశ్ ఫోగట్ కనీసం రజత పతకం ఖాయం చేసుకున్నది. కానీ పసిడి పోరుకు ఉదయం బరువు ఓ 100 గ్రాములు అధికంగా ఉన్నది. దీంతో ఒలింపిక్స్ నిర్వహణ కమిటీ, యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌లు వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటు వేయటంతో పాటు ఆమె నుంచి సిల్వర్ మెడల్‌ను సైతం లాగేసుకున్నారు. ఈ నిర్ణయాన్ని కాస్ (కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్)లో వినేశ్ ఫోగట్ సవాల్ చేసింది. వినేశ్ ఫోగట్ తరపున ఫ్రెంచ్ న్యాయవాదులు వాదనలు వినిపించగా.. భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) సైతం వినేశ్ ఫోగట్‌కు మెడల్ ఇవ్వాలని వాదించింది. తీర్పును మూడుసార్లు వాయిదా వేసిన కాస్ న్యాయమూర్తి.. ఆఖరుకు వినేశ్ ఫోగట్ అప్పీల్‌ను తిరస్కరించారు. సంయుక్త రజత పతకం ఇవ్వటం కుదరదని తేల్చిచెప్పారు. కాస్ తీర్పు కోసం పారిస్‌లోనే ఉండిపోయిన వినేశ్ ఫోగట్ కాస్త ఆలస్యంగా శనివారం స్వదేశం చేరుకున్న సంగతి తెలిసిందే. ఉదయం న్యూఢిల్లీలోని ఇంధిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న వినేశ్ ఫోగట్.. అర్థరాత్రి అనంతరం స్వగ్రామం చేరుకుంది. స్వగ్రామానికి వినేశ్ ఫోగట్ ప్రయాణం ర్యాలీగా సాగగా.. దారిపొడవునా అభిమానులు, ప్రజల ప్రేమాభిమానులతో వినేశ్ తీవ్ర భావోద్వేగానికి గురైంది. స్వగ్రామంలో ప్రజలు బంగారు పతకం బహూకరించిన అనంతరం వినేశ్ ఫోగట్ భావోద్వేగంగా మాట్లాడింది. 'ఇంతటి అభిమానం, ప్రేమకు నేను అర్హురాలు అవునో కాదో నాకు తెలియదు. ఇటువంటి ప్రాంతంలో పుట్టినినందుకు ఎంతో అదృష్టవంతురాలిగా భావిస్తున్నాను. ఈ గ్రామంలో నా సహచర సోదరీమణులకు మల్లయుద్ధం శిక్షణ ఇస్తాను. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు పతకాలు సాధించగల రెజ్లర్లను సిద్ధం చేస్తాను. మీ అందరి ప్రేమ, అభిమానానికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. పారిస్ ఒలింపిక్స్ పతకం దక్కకపోవటం లోతైన గాయం చేసింది. ఆ వేదన నుంచి కోలుకునేందుకు సమయం పడుతుంది. కానీ నా దేశ ప్రజలు, నా గ్రామ ప్రజల ప్రేమతో ఆ గాయం త్వరగా నయం అవుతుందని అనుకుంటున్నాను' అని వినేశ్ ఫోగట్ అన్నారు.

వినేశ్‌కు స్వర్ణం

భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్‌కు అపూర్వ గౌరవం లభించింది. పారిస్ ఒలింపిక్స్‌లో సంయుక్త సిల్వర్ మెడల్ విజేతగా నిలిచే అవకాశం కోల్పోయిన వినేశ్ ఫోగట్‌ను స్వగ్రామ ప్రజలు హృదయానికి హత్తుకున్నారు. మహిళల 50 కేజీల ఫ్రీ స్టయిల్ విభాగం ఫైనల్‌కు చేరుకునే క్రమంలో ముగ్గురు రెజ్లర్లను మట్టికరిపించిన వినేశ్ ఫోగట్‌కు బంగారు పతకం బహూకరించారు. శనివారం అర్థరాత్రి అనంతరం స్వగ్రామం బాలాలీ చేరుకున్న వినేశ్ ఫోగట్‌కు ఘన స్వాగతం లభించింది. గ్రామంలోని మహిళలు, యువత, గ్రామ పెద్దలు వినేశ్ ఫోగట్‌ను పూల దండలతో ఆహ్వానించారు. బరువు తగ్గే క్రమంలో అనారోగ్యానికి గురైన వినేశ్ ఫోగట్ పూర్తి ఆరోగ్యం సాధించాలని ఆమెకు దారి పొడవునా ప్రజలు పాలు అందించారు. గతంలో బాలాలీ గ్రామ ప్రజలు ప్రకటించినట్టుగా.. వినేశ్ ఫోగట్‌కు బంగారు పతకం ప్రదానం చేశారు. వినేశ్ ఫోగట్‌కు పతక ప్రదాన కార్యక్రమం శనివారం అర్థరాత్రి 2 గంటలకు ముగిసింది. అప్పటి వరకు బాలాలీ గ్రామ ప్రజలతో పాటు అభిమానులు, సమీప గ్రామాల నుంచి ప్రజలు వినేశ్ ఫోగట్ ర్యాలీలో పాల్గొన్నారు.

# టీమిండియా చాన్స్ మిస్.. ఐపీఎల్ మెంటర్‌గా వెటరన్ పేసర్




ఐపీఎల్ 18వ సీజన్ కోసం ఫ్రాంచైజీలు ఇప్పటికే కసరత్తులు మొదలెట్టాయి. కొత్త హెడ్‌కోచ్‌లతో పాటు బ్యాటింగ్, బౌలింగ్ కోచ్‌ల ఆధ్వర్యంలో కప్పు కొట్టాలనే కసితో ఉన్నాయి.

ఈ నేపథ్యంలో లక్నో సూపర్ జెయింట్స్ కూడా కొత్త మెంటర్ కోసం అన్వేషిస్తోంది. వెటరన్ పేసర్ జహీర్ ఖాన్ తో ఆ పోస్టును భర్తీ చేయాలని లక్నో ఫ్రాంచైజీ భావిస్తోంది. ఈ విషయమై జహీర్‌తో చర్చలు కూడా జరుపుతోంది. ఒకవేళ అన్నీ కుదిరితే ఈ వరల్డ్ కప్ హీరో లక్నో జట్టుకు మెంటర్ అవ్వడం ఖాయం. భారత జట్టు పేసర్లలో అగ్రగణ్యుడైన జహీర్ ఖాన్ 2011 వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం అతడు ఐపీఎల్లో ముంబై ఇండియన్స్‌కు బౌలింగ్ కోచ్‌గా సేవలందించాడు. ఐపీఎల్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్న జహీర్ ఈమధ్య టీమిండియా బౌలింగ్ కోచ్‌గా ఎంపికవుతాడనే వార్తలు వినిపించాయి.

అయితే.. గంభీర్ మాత్రం మొండి పట్టుతో మోర్కెల్‌ను తన టీమ్‌లో చేర్చుకున్నాడు. దాంతో, జహీర్‌కు చాన్స్ దక్కలేదు. అందువల్ల ఈ యార్కర్ కింగ్‌ను తమ మెంటర్‌గా నియమించుకోవాలని లక్నో పావులు కదుపుతోంది. ప్రస్తుతం లక్నో కోచింగ్ సిబ్బందిలో జస్టిన్ లాంగర్(హెడ్‌కోచ్), ఆడమ్ వోజెస్, లాన్సే క్లుసేనర్, జాంటీ రోడ్స్(ఫీల్డింగ్ కోచ్)లు ఉన్నారు.

ఐపీఎల్‌లో సెంచరీ

టీమిండియా తరపున జహీర్ 92 టెస్టులు, 200 వన్డేలు, 17 టీ20లు ఆడాడు. ఇక ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్లు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లతో సెంచరీ కొట్టాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**